# నేడు శ్రీవారి పుష్పయాగోత్సవం

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు నేటి (ఆదివారం)తో ముగియనున్నాయి. పక్షం రోజులు గా బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగిన విషయం తెలిసింది. ఆదివారంతో బ్రహ్మోత్సవాలు ముయ్యనున్నట్లు ఆలయ ఉప కమిషనర్ వెండిదండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఎ వీ నరసింహా చార్యులు, ఏవి పార్థసారథి ఆచార్యులు తెలిపారు. ఈనెల 9న అంకురార్పణం తో ప్రారంభమైన శ్రీవారి ఉత్సవాలు నేటి పుష్పయాగోత్సవంతో ముగుస్తాయి. పక్షం రోజుల పాటు యాగ శాలలోనే శ్రీవారు భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం నుంచి ఆలయంలో స్వామివారి దర్శనం ఇవ్వనున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది అత్యంత వైభవంగా శ్రీవారి బ్రహ్మోత్సవాలు నిర్వహించినట్లు



ఆలయ ఉప కమిషనర్, అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా పూల అశ్వర్థ నారాయణ, కుసుమ కుమారి కుటుంబ సభ్యులు వ్యవహరించనున్నారు.


18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 23 మార్చి 2025 | పేజీలు 14


- కోర్టు ఆర్డర్స్‌తో 40 యేళ్ల ఇల్లు కూల్చివేత
- ఖాళీ చేయించడంలో పోలీస్, రెవెన్యూ సక్సెస్
- ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్రలో ఇదో రికార్డ్..
- ఆ ప్రదేశంలో మరో భారీ షాపింగ్ కాంప్లెక్స్‌కు భీజం?
- ఓ మాజీ ఎమ్మెల్యే చేసిన విమర్శల్లో నిజమెంతా?
- అనంతపురం కళ్యాణదుర్గం రోడ్డులో మలుపులు తిరుగుతున్న ల్యాండ్ ఇష్యూ

# ఎవరా బలమైన శక్తి!?



IN THE HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATI
(Special Original Jurisdiction)

THURSDAY, THE FIFTH DAY OF DECEMBER
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT
THE HONOURABLE SRI JUSTICE RAVI CHEEMALAPATI

WRIT PETITION Nos: 7840, 10451, 11540, 11561, 11606, 11608, 11625, 11635, 11669, 11712, 12301 and 24891 of 2021

WRIT PETITION NO: 7840 OF 2021

Between:

1. G. Hari Prasad, S/o. Late G. Subratnanayam, Aged about 49 years, R/o. D.No.6-1-126-13, Lakshmi Nagar, Anathapuramu Town, Anathapuramu District, Andhra Pradesh.
2. G. Narendra Babu, S/o. Late GV Sastry, Aged about 44 years, R/o. D.No.6-1-126-14, Lakshmi Nagar, Anathapuramu Town, Anathapuramu District, Andhra Pradesh.
3. G.L.N. Sravan Kumar, S/o. Late. G. Chandra Sekhar, Aged about 31 years, R/o. D.No. 3/113, 3rd Road, Ananthapuramu Town, Ananthapuramu District, Andhra Pradesh.

...Petitioners

AND

1. State of Andhra Pradesh, Rep. by its principal Secretary Revenue Department, Secretariat, Velagapudi, Amaravathi.
2. District Collector, Ananthapuramu District at Ananthapuramu.
3. Revenue Divisional Officer, Ananthapuramu Division, Ananthapuramu District.
4. Tahsildar, Ananthapuramu Mandal, Ananthapuramu District.

...Respondents

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a writ, order or direction more particularly one in the nature of WRIT OF MANDAMUS declaring the inaction on the part of respondents, particularly 3rd respondent to enforce the Hon'ble Court

**అనంతపురం, మేజర్ న్యూస్ (నెట్‌వర్క్) :** ఉన్నవాళ్లు మరింత ఉన్నవాళ్లుగా మారుతున్నారు. వారి ఎదుగుదలకు కింద వారిని సైతం ఉక్కు పాదంతో తొక్కి మరీ ఎదుగుతున్నారు. అదేదో సామెత చెప్పినట్లు చచ్చి ఒకడు ఏడుస్తుంటే మరొకడు శవంపై చిల్లర ఏరుకున్నాడట.. అన్నట్లుగా అనంత పురం రూరల్ పరిధిలోని కళ్యాణదుర్గం రోడ్డు పరిసరాల్లో జరుగుతున్న సంఘటనలతో సరికొత్త పుంతలు తొక్కుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లా చరిత్రలోనే ఎన్నడూ లేనివిధంగా హైకోర్టు ఆర్డర్స్ అంటూ 40 యేళ్లు గా నివాసమున్న వారందరినీ రెవెన్యూ, పోలీస్, ప్రొటెక్షన్‌తో నిర్దాక్షిణ్యంగా సామాన్లు విసిరేసి ఆ స్థలం నుండి కాళీ చేయించడమే కాకుండా పెద్ద పెద్ద హిటాచీలు పెట్టి భారీ భవంతుల ను నేలమట్టం చేయడం చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. **అయితే ఈ తతంగం వెనక ఉన్న ఆ శక్తి ఎవరు అన్నది స్థానికుల మెదళ్లను తొలచివేస్తోంది.**






04




## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవంగా, మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ, భక్తి శ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్యనిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు, ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్‌చార్యుల పర్యవేక్షణలో, అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూలవిరాట్‌కు విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, విశేష అర్చనలు, విశిష్ట పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నరసింహ స్వామి ఉత్సవమూర్తులకు పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి, ప్రత్యేక పల్లకిలో కొలువు దీర్చారు. సతీసమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు జరిపి, తదుపరి స్వామివారిని భాజ భజంత్రీల నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షణలు


మిగతా 2లో




ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ

## బ్లడ్‌బ్యాంక్‌లో అగ్ని ప్రమాదం

### రూ.15 లక్షల ఆస్తి నష్టం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్:** నగరంలోని పాతూరులో ఉన్న చెస్ట్ డిసీజ్ (సిడి ఆసుపత్రి) హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ లో శనివారం ఉదయం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యాలయం పైన ఏర్పాటుచేసిన బ్లడ్‌బ్యాంక్‌లో ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్ కారణంగా భారీ అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది.


మిగతా 3లో




## అహుడ కొరడా..

- అనధికార లేఔట్‌లపై ఉక్కు పాదం..
- చైర్మన్ టి సి వరుణ్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం...
- ఇప్పటికే మూడు లేఔట్లకు నోటీసులు...
- తాజాగా 6 అనధికార లేఔట్లలో రాళ్ల తొలగింపు...
- నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు..
- చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్మన్ శివ నారాయణ శర్మ అల్టిమేటం..


మిగతా 4లో


ఐదు ఎకరాల లోపు

## ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలి.

లక్ష్యాలను చేరుకునే విధంగా అధికారులు కృషి చేయాలి.

జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండల పరిధిలోని జయపురం గ్రామం నందు శనివారం వారం పర్యటించి ఫారం పౌండ్ కు భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ... ఐదు ఎకరాల లోపల ఉన్న ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. ప్రపంచ జల దినోత్సవం లో భాగంగా శనివారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కూడేరు మండలం చోళ సముద్రం గ్రామానికి చెందిన రైతు ఎర్రిస్వామి పొలంలో ఫారం పాండ్ ఏర్పాటుకు సంబంధించి



భూమి పూజ పనులను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. చోళ సముద్రం గ్రామానికి గాను మొత్తం 21 ఫారం పాండ్ లకు అనుమతి లభించాయని, వీటిలో మూడు పనులను పూర్తి చేయడం జరిగిందని,


మిగతా 2లో

## దొడగట్ట రీ సర్వే ప్రాజెక్టులో పాల్గొన్న తహశీల్దార్ మునివేలు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో శనివారం తాసిల్దార్ మునివేలు ఆధ్వర్యంలో అది సర్వే ప్రాజెక్టులో భాగంగా గ్రామసభ నిర్వహించారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తాసిల్దారు కోరారు. ఈ క్రమంలో పలువురు రైతులు తమ తమ సమస్యలు తమరికి దృష్టికి తెచ్చారని తాసిల్దార్ తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రి సర్వే జరుగుతున్న ప్రాజెక్టు వర్క్ లో గ్రామస్తులు సహకారంతో గ్రామ సభలు నిర్వహించి రైతులకు ఇబ్బందు లేకుండా చూస్తున్నట్లు తాసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో దొడగట్ట మాజీ సర్పంచ్ రామాంజనేయులు, మండల సర్వేయర్ రవితేజ, వీఆర్వో రఘు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కోనంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కోనంపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి నేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్ లో విజయం సాధించిన వి గురు ప్రకాష్ 8వ తరగతి మరియు హెచ్ జైపాల్ 8వ తరగతి విద్యార్థులకు ట్రైనీ కలెక్టర్ వినూత్న వారి చేతుల మీదుగా 20వ తేది గురువారం మెమోటోలు బహూకరించడం జరిగింది అలాగే టీ ప్రణీత 8వ తరగతి మరియు మాన్య శ్రీ 2024 - 25 సౌత్ ఇండియా సైన్స్ ఫైయిర్ జిల్లా స్థాయికి ఎన్నికైనన్నారు. ఇన్స్పైర్ అవార్డ్స్ జిల్లా స్థాయికి పి మన్విత ఎనిమిదవ తరగతి టీ మేఘన ఆరవ తరగతి డి పవన్ ఏడవ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ విద్యార్థులందరూ సైన్స్ ఎక్స్ ప్లోర్ విజిట్ కు ఎన్నికయ్యి విశ్వేశ్వర సైన్స్ మ్యూజియం బెంగళూరుకు వెళ్లి రావడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, సైన్స్ ఉపాధ్యాయరాలు సుధా మాధవి, ఉపాధ్యాయ బృందం మాధవి కుమారి, శ్రీరాములు, లలితరాణి, మల్లికార్జున బాబు, ఉమాదేవిలను అభినందించడం జరిగింది.

## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

▸▸ మొదటి పేజీ తరువాయి

జరిపారు. తదనంతరం శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి ప్రాకారోత్సవం నిర్వహించి, ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మండపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్నదాన సంతర్పణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, ఆలయ సిబ్బంది దీపక్, మారుతి ప్రసాద్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర పెద్ద ఎత్తున భక్తజనం పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణం కొరకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సోదరులు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకలు పట్టణం లోని 25వ వార్డు కౌన్సిలర్ అరుణ సమక్షంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణం కోసం గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు నారాయణస్వామి పూజ చేశారు. అలాగే గుంతకల్లు పట్టణం నందు పలుచోట్ల చలి వేంద్రాలను ప్రారంభించారు. కసాపురం రోడ్డు వాల్మీకి సర్కిల్ 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ తలారి సరోజమ్మ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. అలాగే ట్రావెల్స్ బంగ్లా సర్కిల్ నందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ నందు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ భవాని, తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మరియు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ బి ఎస్ కృష్ణారెడ్డి, పట్టణ అధ్యక్షులు బండారు ఆనంద్, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, తలారి మస్తానప్ప చిప్పగిరి ప్రతాప్, వార్డ్ ఇంచార్జ్ నందీశ్వర్, కౌన్సిలర్ ప్రభాకర్, కౌన్సిలర్ కృపాకర్, మాజీ కౌన్సిలర్ అంజి, బెస్త శివశంకర్, సతీష్, అరుణ్, కళ్యాణ్ బాబు, హనుమంతు, పెంచలపాడు వెంకటేశ్వర్లు మరియు కూటమి ప్రభుత్వ నాయకులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఐదు ఎకరాల లోపు ప్రతి రైతు ఫారం పాండ్ ఏర్పాటు చేసుకోవాలి.

▸▸ మొదటి పేజీ తరువాయి

7 పనులు వివిధ దశలలో పనులు జరుగుతున్నాయని, 11 పనులను ప్రారంభించవలసి ఉన్నాయని తెలిపారు. ఐదు ఎకరాల లోపల ఉన్న వంటి ప్రతి రైతు ఫారం ఫండ్స్ ను ఏర్పాటు చేసు కోవాలని, అదే ఆ విధంగా ప్రతి రైతుకు అవగాహన కల్పించి వారి ఏర్పాటు చేసుకునే విధంగా చూడాలని అధికారులకు సూచిం చారు. అంతేకాకుండా 5 ఎకరాల కంటే తక్కువ ఉన్న వారికి కూడా ఫారం పాండ్స్ ఏర్పాటకు ముందుకు వస్తే వారు ఏర్పాటు చేసుకునే దానికి వీలుగా అనుమతులు తీసుకొని ఏర్పాటు చేసేందు కు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అక్కడ ఉన్నటువంటి రైతులతో దీనివల్ల ఉపయోగా లు ఏ విధంగా ఉంటాయి వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై రైతు లు మాట్లాడుతూ ఈ ప్రాంతమంతా పల్లపు ప్రాం తం కావడం వర్షాకాలంలో వర్షపునీరు వృధాగా పోకుండా నీటి నిలువలు చేయుటకు ఉపయోగపడు తుందని, అలాగే బోర్లలో నీటి శాతం వృద్ధి బోర్లు రీఛార్జ్ అయ్యేందుకు ఉపయో గపడతాయని తెలిపారు. గ్రామంలో



ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ కలిసి ప్రజల్లో అవగాహన కల్పించి ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకునే విధంగా చూడాలని, ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా ఒడిసిపట్టి వినియోగించుకునే విధంగా చూడాలని, ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేసుకునే విధంగా అధికారులం తా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఎంపీడీవో కుళాయి స్వామి, ఈఓఆర్డి రాధాకృష్ణ, రీసర్వే డిప్యూటీ తాసిల్దార్, ప్రసాద్, ఏపీఓ తులసి ప్రసాద్, సెక్రటరీ సుభాషిని, సర్పంచ్ రమాదేవి, తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మురళి, సర్పంచ్ భర్త వడ్డే రాజప్ప తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు, పోలీస్ సిబ్బంది. తదితర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## దొడగట్టలో ఇంకుడు గుంతకు భూమిపూజ చేసిన డిఎల్‌డివో నాగేశ్వరరావు



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట గ్రామంలో ఓ రైతు పొలంలో శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతు పొలంలో ఇంకుడు గుంతకు భూమి పూజ చేసి పనులను మండల అధికారులు ప్రారంభించారు. అనంతరం టీడీపీ సీనియర్ నాయకుడు , మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ బోయ రామాంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు మహర్దశ పట్టిందన్నారు. అంతేకాకుండా గ్రామ గ్రామాన అభివృద్ధి దిశగా చేపడుతున్న ఇక్కడ గుంత నిర్మాణాలను ప్రభుత్వం చేపట్టడం సంతోషదాయక విషయం అన్నారు. ప్రతి ఒక్క రైతు స్టోరేజ్ నీటిని అరి కట్టడంతో రైతులకు మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దాసనాయక్, ఏపీవో ఓబన్న, ఈసీ రవి, సాంకేతిక సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై రైతులకు అవగాహన



విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని సొంత భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. శనివారం మండలంలోని ఉండబండ గ్రామంలో రైతులకు ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ పై అవగాహన కల్పించారు. త్వరితగతిన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. మండల వ్యాప్తంగా ఇప్పటికే 7800 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. స్థానిక రైతు సేవా కేంద్రం సిబ్బంది మిగిలిన రైతుల నుంచి ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకునేలా సత్వర చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాఘవేంద్ర, రైతు సేవా కేంద్రం సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ జాతీయ జల దినోత్సవం



పామిడి. మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సొరకాయల పేట గ్రామంలో ప్రపంచ జాతీయ జల దినోత్సవం సందర్భంగా ఫారం పాండ్ పనులను ఎంపీడీవో తేజోష్ణ చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా కూలీలకు ఉపాధి కోసం పనులు కల్పించేటలో భాగంగా సొరకాయల పేటలో ఫారం ఫండ్ పనులను కల్పించడం జరిగిందన్నారు.పనులు లేక దేశంలోని కొన్ని ప్రాంతాలలో కార్మికలు పేద బడుగు బలహీన వర్గాలు ముప్పుట అన్నం లేక పస్తులు గడిపిన కాలాలు కోకొల్లలని, అలాంటి దుస్థితి ఏర్పడ కూడదని పనులు కల్పిస్తే బుక్తి కోసమైనా ఆసరాగా ఉంటుందని ఆమె తెలిపారు. వ్యవసాయం పనులు లేక బిక్కు బిక్కుమంటున్నా పరిస్థితులలో వ్యవసాయ కార్మికులు ఫారం పాండ్ ప్రారంభించడంలో ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తేజష్ణ,గ్రామ సర్పంచ్ మూలి నాగేశ్వర్ రెడ్డి ఏపీవో మల్లేశ్వరి టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఫీల్డుఅసిస్టెంట్ కులయప్ప మరియు నాయకులు సాదం రామాంజనేయులు అబ్దుల్ ఖాదర్ రామంజి శంకర్ నవీన్ సుబ్రహ్మణ్యం వడ్డే నాగన్న గ్రామ ఉపాధి హామీ పథకం కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలి : ఎస్ ఓ శిల్ప,



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : కస్తూరిబాయి గాంధీ (కేజీబీవీ) విద్యాలయం లో ప్రవేశాల దరఖాస్తుకు ఆహ్వానం చేసుకోవాలని విద్యార్థినిలను హీరేహాళ్ స్పెషల్ ఆఫీసర్ (ఎస్ఓ) శిల్ప ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. విద్యార్థినిలు ఆరో తరగతి నుంచి 11వ తరగతిలో అంతర్జాలంలో ప్రవేశాల కు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఆరో తరగతిలో 40 సీట్లు, 11వ తరగతిలో 40 సీట్లు ఉంటాయని ఎస్వో తెలిపారు . ఇంటర్మీడియట్ లో ఎం పి హెచ్ డబ్ల్యు( ఎఫ్ )గ్రూప్ ఉంటుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు ఈనెల 22 నుంచి ఏప్రిల్ 11 వరకు అంతర్జాలంలో దరఖాస్తుకు గడువు ఉంటుందని ఎస్ఓ శిల్పా తెలిపారు. ఈ మేరకు పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కస్తూరిబాయ్ పాఠశాలకు దరఖాస్తులు ఆహ్వానం



కనేకల్లు, మేజర్ న్యూస్ : కస్తూరిబాయి స్కూల్ నందు 6, 11 తరగతులలో ప్రవేశాల కోసం 7, 8, 9, 10, 12వ తరగతులలో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్లైన్లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కస్తూర్బాయ్ ఎస్ఓ మంజుల ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆన్లైన్లో దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తుకు ఆన్లైన్లో అందుబాటులో ఉంటాయన్నారు. బడి బయట పిల్లలు బడి మానేసిన పిల్లలు పేద ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ రేషన్ కార్డు కలిగిన బాలికల మాత్రమే దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మాత్రమే పరిగణలోకి తీసుకుంటామన్నారు. ఎన్నికైన విద్యార్థులు ఫోన్ నెంబర్లు మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు.

## చిన్నారులకు నాణ్యమైన బోధన అందించేందుకు... శిక్షణ ఎంతో ఉపయుక్తం

### ముగిసిన అంగన్వాడి కార్యకర్తల మూడు రోజుల శిక్షణ కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలకు మూడు రోజుల పాటు ఇచ్చిన పోషణ్ బి - పడాయి బి పై శిక్షణ చిన్నారులకు నాణ్యమైన బోధన అందించేందుకు ఎంతో ఉపయుక్తంగా నట్లు ఐసిడిఎస్ ఉరవకొండ ప్రాజెక్ట్ సిడిపిఓ డాక్టర్ బిఎన్ శ్రీదేవి తెలిపారు. శనివారం స్థానిక చౌడేశ్వరి కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అంగన్వాడి కార్యకర్తలకు సిడిపిఓ డాక్టర్ బి ఎన్ శ్రీదేవి ఆధ్వర్యంలో మూడోరోజు పోషణ్ బీ - పడాయి బీ చివరి రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడో రోజు అంగన్వాడీ కార్యకర్తలకు నవ చేతన - ఆధార్ శిలాపై అవగాహన కల్పించారు. బిడ్డ తల్లి గర్భంలో నుంచి పుట్టిన 6 ఏళ్ల వరకు బిడ్డకు సంబంధించి పూర్తి సంరక్షణ బాధ్యత అంగన్వాడీలదేనని తెలిపారు. 0 -3 ఏళ్లవారికి నవ చేతన, 3 నుంచి 6 ఆదర్శ శీల వంటి కార్యక్రమాలతో విద్యలో నాణ్యత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రోత్, సూక్ష్మ పోషక లోపాలు, పోషణ ట్రాకర్, ఫీడింగ్ పద్ధతుల పట్ల దిశా నిర్దేశం చేశారు. దివ్యాంగుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంపై శిక్షణ ఇచ్చారు. పుట్టిన బిడ్డ నుంచి మూడేళ్లలోపు చిన్నారుల్లో లోప పోషణ గుర్తించి, వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అంగన్వాడి కార్యకర్తలు కృషి చేయాలని సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు విజయ కుమారి, రబియా, తిరుపాల్ బాయ్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీరశైవ రుద్రభూమిలో అభివృద్ధి పనులకు భూమి పూజ

## మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో వాటర్ బోర్, సిస్టం ట్యాంక్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : పట్టణంలోని వీరశైవ రుద్రభూమి (రుద్రభూమి) ఎన్నో ఏళ్ల కాలంగా అభివృద్ధి పనులకు నోచుకోలేదని, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు తెదేపా సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు ప్రత్యేక చొరవతో రుద్రభూమిలో అభివృద్ధి పనులు జరగడం హర్షనీయమని గవి మఠం ఉత్తరాధికారి డాక్టర్ శ్రీకరిబసవ రాజేంద్ర స్వాములు అన్నారు. శనివారం పట్టణ శివారు లత్తవరం ప్రధాన రహదారి వద్ద ఉన్న వీరశైవ సమాజం రుద్రభూమిలో వాటర్ బోరు, సిస్టం ట్యాంక్, విద్యుత్ సౌకర్యం అభివృద్ధి పనులకు వీరశైవ సంక్షేమ సమాజం ఆధ్వర్యంలో భూమి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవి మఠం సంస్థాన ఉత్తరాధికారి డాక్టర్ శ్రీకరిబ రాజేంద్ర స్వాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఠాధిపతుల చేతుల మీదుగా స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు భూమి పూజలు నిర్వహించారు. ఉత్తరాధికారి శ్రీ కరి బసవ రాజేంద్ర స్వాములు మాట్లాడుతూ.. గత కొన్నేళ్ల కాలంగా స్మశాన వాటికలో నీటి వసతి అందుబాటులో లేకపోవడంతో వీరశైవులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కృషితో వాటర్ బోర్, సిస్టం ట్యాంక్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుకు నిధులు మంజూరు కావడం అభినందనీయమని, వీరశైవ సమాజం తరపున రాష్ట్ర మంత్రి పయ్యావుల కేశవ్, ఆయన సోదరులు పయ్యావుల శ్రీనివాసులు కు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం ప్రతినిధులు వార్డు సభ్యులు పాటిల్ నిరంజన్ గౌడ్, ఆమిద్యాల యోగేష్, దేశాయి వీరేష్, మోపిడి చంద్రమౌళి, నీలకంఠ, బసవరాజు, డిష్ మల్లికార్జున, పాటిల్ రామ్మోహన్, నింబగల్లు కిషోర్, పంచాయితీ వార్డు సభ్యులు రామాంజనేయులు, చేజాల ప్రభాకర్, స్థానిక నాయకులు ఆకుకూర నాగరాజు, కాంట్రాక్టర్ ముష్టూర్ భాషా తదితరులు పాల్గొన్నారు.

## కొప్పలకొండలో గ్రామంలో మహిళలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మహిళలకు చట్టాలపై అవగాహన ఎంతో అవసరమని అసిస్టెంట్ సెషన్స్ జడ్జ్ నిర్మల తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొప్పలకొండ గ్రామంలో మహిళలకు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నాయన్నారు. ఉన్న చట్టాలను ప్రతి ఒక్క మహిళ సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయ సేవాధికార సమస్త సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ గౌస్ మహమ్మద్ భాష, తహసిల్దార్ ఈరమ్మ, ఎంపీడీవో యోగానంద రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనంతలో నీటి భద్రతను సాధ్యం చేస్తోన్న అల్ట్రాటెక్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఈ ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా, తాము దృష్టి సారించిన నీటి నిర్వహణ పద్ధతులు, ప్రభావవంతమైన పాలనా వ్యవస్థల ద్వారా బాధ్యతాయుతమైన నీటి నిర్వహణ పట్ల తమ నిబద్ధతను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ పునరుద్ఘాటిస్తుందని పరిశ్రమ నిర్వాహకులు తెలిపారు. అల్ట్రాటెక్ యొక్క నీటి నిర్వహణ ప్రయత్నాలు, యూనిట్ ప్రాంగణంలో , కంచెకు ఆవల ఉన్న ప్రాంతాలను, అంటే కంపెనీ కార్యకలాపాలను నిర్వహించే ప్రాంతాలలోని కమ్యూనిటీలను సైతం చేరుకుంటాయి. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో వున్న అల్ట్రాటెక్ యొక్క ఇంటిగ్రేటెడ్ సిమెంట్ తయారీ యూనిట్, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్, నీటి సంరక్షణ పట్ల సమగ్ర విధానాన్ని కలిగి ఉంది. వారి నీటి సంరక్షణ కార్యక్రమాలలో ఒకటి వరుసగా నంద్యాల జిల్లా, అనంతపురం జిల్లాలోని పెట్నికోట, అయ్యవారిపల్లి గ్రామాలపై దృష్టి పెడుతుంది. ఇక్కడ తక్కువ వర్షపాతం, భూమి క్షీణత మరియు అతి తక్కువ పంట ఉత్పాదకత వంటివి గ్రామీణ జీవనోపాధికి చాలా కాలంగా అడ్డంకులుగా ఉన్నాయి. ఫలితంగా, ఈ ప్రాంతంలో సమగ్ర వాటర్‌షెడ్ నిర్వహణ కార్యక్రమాలను అమలు చేయడానికి యూనిట్ 2019-20లో ఐదు సంవత్సరాల కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ రోజు వరకు, ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ ఈ గ్రామాల్లో ఏడు వర్షపు నీటి ఇంకుడు గుంతల నిర్మాణాలను నిర్మించింది, ఇది భూగర్భజల స్థాయిలను గణనీయంగా పెంచుతుంది. ఈ నిర్మాణాలు 35,000 క్యూబిక్ మీటర్ల మొత్తం నీటి నిల్వ సామర్థ్యాన్ని సృష్టించాయి, జనవరి 2025 నాటికి 7 లక్షల క్యూబిక్ మీటర్ల వర్షపు నీటిని ఇవి సేకరించాయి. దీని వలన భూగర్భ జలాలు 2 నుండి 4 మీటర్ల వరకు గణనీయంగా పెరిగాయి, దాదాపు 346 హెక్టార్ల సాగు భూమికి నీటిపారుదల లభించింది. గతంలో బంజరుగా ఉన్న 400 ఎకరాల భూమిని కూడా సాగులోకి తీసుకువచ్చారు, వ్యవసాయ ఉత్పాదకత , ఆదాయ భద్రతను పెంచారు. సమతుల్య పోషక వినియోగ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించే ప్రయత్నాలు ఈ గ్రామాల్లో నేల మరియు భూగర్భ జల కాలుష్యాన్ని తగ్గించడంలో కూడా సహాయపడ్డాయి. ఈ ప్రాజెక్ట్ నంద్యాల మరియు అనంతపురం జిల్లాల్లోని ఈ రెండు గ్రామాల్లో నివసిస్తున్న 500 గృహాలలో 2,000 మందికి పైగా ప్రజలకు ప్రయోజనం చేకూర్చింది.

## హృదయాలను రమ్మింపజేసిన సత్యహరిచంద్ర పౌరాణిక నాటకం



పామిడి. మేజర్ న్యూస్ : పట్టణంలోని పంచాయతీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం రాత్రి ప్రదర్శించిన సత్యహరిచంద్ర అను రంగస్థలం పౌరాణిక నాటకం ప్రజలను హృదయాలను ఎంతో ఆకట్టుకొని రమ్మింపజేసింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక సమితి మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి సహాయ సహకారములతో స్థానిక స్వరరాగ నాటక కళాసమితి ఉచిత శిక్షణాలయం వారిచే సత్య హరిశ్చంద్ర పౌరాణిక నాటకం జన రంజికంగా ప్రదర్శించారు. కళాకారులందరూ పోటాపోటీగా వారివారి నటన చాతుర్యం, మదుల గానముల చేత నాటకాన్ని రక్తి కట్టించారు. శాంతి భద్రతలకు లోటు జరగకుండా సిఐ యుగంధర్ పరిరక్షణ కల్పించారు. నరహరి దేవరాజు రమణమూర్తి ఆంటోని నారాయణరెడ్డి పుంజా.కృష్ణారావు బెస్తసుబ్రహ్మణ్యం, నరేంద్ర, అనిత కుమారి, నాగమణి తదితర కళాకారులు నటించగా, ఆంజనేయ బాబు ఆనంద్ ప్రభాకర్ శివకృష్ణ సంగీత వాయిద్యములు అందించారు.

## గుమ్మేపల్లి గ్రామంలో ఫారం ఫండ్ కోసం భూమి పూజ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఫారం ఫండ్ కోసం టిడిపి నాయకుల ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు లక్షల ఫారం ఫండ్ పనుల కోసం భూమి పూజ కార్యక్రమం సీఎం నారా చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్,ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ,అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆదేశాను సారంగా శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామంలో ఫారం ఫండ్ పనుల కోసం భూమి పూజ కార్యక్రమమం సర్పంచ్ డేగల లలితమ్మ, జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మోహన్ , టిడిపి నాయకులు డేగల శ్రీనివాసులు, బాలిరెడ్డి, మల్లికార్జున, శివయ్య, ఎర్రిస్వామి, బండి ఎర్రిస్వామి, వడ్డే రామాంజనేయులు, సురేంద్ర, ఓబులేష్ ,కురుబ నల్లప్ప, డిష్ ఆది, వెంకటేష్, లక్ష్మమయ్య, డేగల కిరణ్, ఓబయ్య మరియు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

### గురువులను సన్మానించిన ఇంజనీరింగ్ దంపతులు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్: అనంతపురం పాలిటెక్నిక్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం అంగరంగ వైభవంగా జరిగింది. పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి 1959 నుంచి 2024 వరకు పూర్వ విద్యార్థులు సమ్మేళనాన్ని ఇవాళ కళాశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ దంపతులు సాయి ఆదిత్య కన్స్ట్రక్షన్ అధినేత పురుషోత్తమ మురలీకృష్ణ, నిత్యసురభి చాటబుల్ ట్రస్ట్, పుట్టినిల్లు ఆశ్రమం చైర్పర్సన్ నిర్మలమురళి పాల్గొని వారి విద్యార్థి దశను గుర్తు చేసుకున్నారు. తమకు విద్య నేర్పిన గురువులను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాల విత్తనం అనే విద్యార్థి దశలో



ప్రారంభమై ఇవాళ వృక్షంలో ప్రతి విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉన్నారని గుర్తు చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమంలో ఆనాటి జ్ఞాపకాలు మిత్రులతో చదువుకున్న సందర్భాలు గుర్తు చేసుకుంటుంటే సంతోషంగా ఉందన్నారు. గురువుల మధ్య విద్యార్థులమైన మేము ఇవాళ ఉన్నత స్థానాల్లో ఉంటూ ఎంతోమంది పేదలకు నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సగర్వంగా ఉందన్నారు. ఇలాంటి అపూర్వ కలయికను ఏర్పాటు చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ బ్లడ్‌బ్యాంక్‌లో అగ్ని ప్రమాదం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఈ ప్రమాదంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి సంబంధించిన అత్యంత ముఖ్యమైన ఫైల్స్ పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి. బ్లడ్ బ్యాంక్ పరిధిలో ఉన్న ఫ్రిడ్జ్ పేలడంతో ఒక్కసారిగా భారీ ఎత్తున మంటలు చెలరేగి అవి బ్లడ్ బ్యాంక్ మొత్తం వ్యాపించడంతో ఒక్కసారిగా భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది అని అధికారులు ప్రాథమిక అంచనాకు వచ్చారు. అయితే ఏసీలు ఇతర విలువైన ఫైల్స్ ఉండడంతో మంటలు పూర్తిగా వ్యాపించాయి. దీంతో బ్లడ్ బ్యాంక్ మొత్తం వ్యాప్తి చెందడంతో భారీ ఎత్తున అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో అక్కడ ఉన్న విలువైన సామాగ్రి తో పాటు ఎలక్ట్రానిక్ వస్తువులు కూడా పూర్తిగా కాళీ బూడిదయ్యాయి. దీంతో స్థానికులు గమనించి సమాచారాన్ని అగ్నిమాపక శాఖ అధికారులకు అందించారు. దీంతో అక్కడికి చేరుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు మంటలను అదుపు చేశారు. ఈ సంఘటనలో 15 లక్షల మేర నష్టం వాటిలిందని అంచనా వేస్తున్నారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

### ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలి- ఎస్ఓ నాగరత్న బాయి



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని కేజీబీవీలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం కు సీట్లు భర్తీ కోసం 2025 - 2026 విద్యా సంవత్సరం గాను సీట్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కేజీబీవో ఎస్ఓ నాగరత్న బాయి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ 7,8,9వ తరగతిలో కేవలం మిగిలిన సీట్లకు మాత్రమే ప్రక్రియ ఉంటుందని పేర్కొన్నారు. ఆరవ తరగతి కి 40 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరానికి 40 సీట్లు అందుబాటులో ఉంటాయని ఈనెల 22 నుండి ఏప్రిల్ 11వ తేదీ వరకు మాత్రమే ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవడానికి అందుబాటులో ఉంటుందని, హెచ్ టి టి పి// ఏ పి కేజీబీవీ ఏపీ ఈ ఎఫ్ ఎస్ ఇన్ //వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు, అనాధ బాలికలు, నిరుపేదలు, షెడ్యూల్ కులాల తెగలు, వెనుకబడిన తరగతులు, తల్లి లేదా తండ్రి కోల్పోయిన బాలికలు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని కేజీబీవి ప్రిన్సిపాల్ తెలిపారు. విద్యతో పాటు కంప్యూటర్, ఆటలు, యోగ తదితర అంశాల నిర్వహిస్తున్నామ న్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకుస్థానిక కేజీబీవీలో సంప్రదించవచ్చని తెలిపారు.

## భూగర్భ జలాలు అడుగంటకుండా చూసుకుందాం

### ఈపిడి రమేష్ నాయక్



కుందుర్పి, మేజర్ న్యూస్ : భూగర్భ జలాలు అడుగంట కుండా అందరం జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ పిడి రమేష్ నాయక్ పేర్కొన్నారు. మండల కేంద్రమైన కుందుర్పి పంచాయతీలోని బండమీద పల్లి గ్రామంలో ప్రపంచ జల దినోత్సవ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మారుతీశ్వరి రామమూర్తి అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎపిడి రమేష్ నాయక్, ఎంపీడీవో లక్ష్మి శంకర్, ఏపీఓ రవీంద్రలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కూలీలతో ఏపీడి రమేష్ నాయక్ మాట్లాడుతూ నీరు లేక చాలాచోట్ల ప్రజలు చాలా కష్టాలు పడుతున్నారని, నీటిని వృధా చేయకుండా నీటి కుంటలు తవ్వుకొని నిలువ చేయాలి. భూగర్భ జలం పెరిగితే రైతుకు సాగు, తాగునీటికి ఇబ్బంది ఉండదు. అక్కడక్కడ నీటి కుంటలు తవ్వుకోవాలి, జాతీయ ఉపాధి గ్రామీణ పథకం ద్వారా ఇళ్లలో కూడా నీటి కుంటలు తవ్వుకోవడానికి నిధులు ఇస్తాము. నీటిని వృధా కాకుండా ప్రతి ఇంటిలో నీటి కుంటలు తవ్వుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రవీంద్ర, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఈసీ శర్మాస్ వలి, టిడిపి నాయకులు, కూలీలు పాల్గొన్నారు.

## రేపు గవి మఠం హుండీ ఆదాయం లెక్కింపు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలో ప్రసిద్ధ శైవ క్షేత్రం గవి మఠం హుం డీలను లెక్కించనున్నట్లు మఠం సహాయ కమిషనర్, మేనేజర్ కె రాణి తెలిపా రు. శనివారం హుండీ లెక్కింపు వివరాలను సహాయ కమిషనర్ విలేకరులకు వెల్లడించారు. శ్రీ గవి మఠ స్థిత శ్రీశ్రీశ్రీ చంద్రమౌళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని భక్తాదులు స్వామివారికి హుండీలో సమర్పించిన నగదు కానుకలను లెక్కించనున్నట్లు తెలిపారు. 2025 మార్చి 24వ తేదీ సోమవారం ఉదయం 11గంటలకు హుండీలో నగదును లెక్కించనున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాల ముగిసిన అనంతరం భక్తులు హుండీలో వేసిన నగదు కానుకులను లెక్కించడం ఆనవాయితీగా వస్తోందని, అందులో భాగంగా భక్తులు హుండీలో వేసిన నగదును లెక్కించినట్లు సహాయ కమిషనర్ కె రాణి తెలిపారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం




**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రపంచ జల దినోత్సవాన్ని జిల్లా నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో విజన్ యూత్ అసోసియేషన్, జె ఎన్టియు ఓటిపీఆర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో నీటి వనరులపై అవగాహన సదస్సు ను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఓటీపిఆర్ఐ కాలేజ్ డైరెక్టర్ జి. వి. సుబ్బారెడ్డి , ప్రిన్సిపాల్, సి. గోపీనాథ్, రెడ్ క్రాస్ పబ్లిక్ రిలేషన్షిప్ ఆఫీసర్ బీసాటి జీవన్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్. లహరి , రాష్ట్రపతి అవార్డు గ్రహీత కే. జయ మారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. మనిషి జీవితంలో నీరు చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. ప్రపంచం వ్యాప్తంగా ప్రతి రోజూ ఎన్నో లక్షల నీరు వృధా చేస్తున్నామని, రాబోయే కాలంలో నీళ్ళను పొదుపుగా వాడుకోక పోతే నీటి కోసం యుద్దాలు జరిగే పరిస్థితులు ఎదురవుతాయని పేర్కొన్నారు. నీరే కదా అని వృధా చేస్తే చివరకు మిగిలేది కన్నీరే అని అన్నారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం జాతీయ యువ కార్యకర్తలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రపంచ జల దినోత్సవ ర్యాలీ..




**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కళాశాల అటానమస్ అనంతపురం, జియాలజీ విభాగం వారు ర్యాలీని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉన్న వివిధ డిపార్ట్మెంట్స్‌ను విద్యార్థులతో ర్యాలీగా సందర్శించి, నీటి యొక్క ప్రాముఖ్యత, దాని యొక్క వినియోగం, సంరక్షణ, నిర్వహణ ఏ విధంగా చేసుకోవాలో, స్లొగన్స్ ద్వారా అందరికీ వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి పద్మశ్రీ రాబోతున్న వేసవి కాలంలో నీటిని సక్రమంగా ఎలా వినియోగించుకోవాలి, నీటి కొరతను ఎలా అరికట్టాలి, భవిష్యత్ తరాలకు నీటి సంరక్షణ గురించి వివరించారు. ఈ సందర్భంగా జియాలజి అధ్యాపకులు డాక్టర్ కె నాగలక్ష్మి, డాక్టర్ బి లక్ష్మీదేవమ్మ, లక్ష్మీనారాయణ, శ్రీరాములు, జయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## కారుణ్య నియామకాలు పొందిన ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు



**కదిరి, మేజర్ న్యూస్ :** సర్వీసులో చనిపోయిన ఏపీఎస్ఆర్టీసీ కదిరి డిపో ఉద్యోగుల పిల్లలకు శనివారం కండక్టర్గా కారుణ్య నియామకం ద్వారా ఉద్యోగాలు పొందారు. ఈ మేరకు అనంతపురం రీజినల్ మేనేజర్ నియామక ఉత్తర్వులు అందజేశారు. కదిరి డిపో నందు కోవిడ్ సమయం లో 6 మంది ఉద్యోగులు మరణిం చారు. నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.వి.రమణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాస రావు లు నిరంతరము ప్రభుత్వం తో చేసిన పోరాటాల ఫలితంగా వీరందరిని నేడు నియామక పత్రాలు వచ్చాయని ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ తెలి పారు. కండక్టర్ గా ఉద్యోగాలు పొందిన సరస్వతి, హరినాథ్ రెడ్డిలను నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ కార్యక్రమములో అసోసియేషన్ కార్యదర్శి ఎస్.బైరిశెట్టి, విశ్రాంత అసిస్టెంట్ మేనేజర్ హరి మోహన్ లు పాల్గొన్నారు.

## రంజాన్ కు ఈద్గాలలో పారిశుద్ధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

### మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నాం

### నగర మేయర్ మొహమ్మద్ వసీం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** రంజాన్ పండుగను దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ఈద్గాల వద్ద ముందస్తుగా శానిటేషన్, పారిశుద్ధ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం ఆదేశించారు.నగరంలోని ఈద్గా లను శనివారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించి ఈద్గా లలో జరుగుతున్న శానిటేషన్ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ రంజాన్ లోపు పనులన్నీ వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. పండుగ రోజు నీటిని అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముందస్తుగా చేపడుతున్న పనులు వేగవంతంగా పూర్తిచేసి ఈద్గాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా తమ దృష్టికి తీసుకు వచ్చి వాటిని పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. నగరంలోని డ్రైవర్స్ కాలనీ సమాధుల ప్రహరీ నిర్మాణానికి రూ,60 లక్షలు ,లైట్లు ఏర్పాటు కు రూ.15 లక్షలు,హెచ్ ఎల్ సి కెనాల్ సమీపంలో ఉన్న ఈద్గా లో ప్రత్యేకంగా రూ.48 లక్షల వ్యయంతో కాంపౌండ్ వాల్ మంజూరు అయిందని త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా లైటింగ్ సౌకర్యాలను కూడా కల్పిస్తున్నట్టు వెల్లడించారు. ఈద్గాలలో పెయింటింగ్ తోపాటు మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు.ప్రస్తుతం జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేసే దిశగా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ సందర్భంగా ముతవల్లి షకీల్ షఫీ బోరు వేయించాలని కోరారని,త్వరితగతిన బోరు వేయించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించామన్నారు.గత నెల రోజులుగా ముతవల్లి షకీల్ షఫీ నేతృత్వంలో ఈద్గాలలో అభివృద్ధి చేస్తుండటం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు రహంతుల్లా, అబూ సాలెహ,లాలు, కో ఆప్షన్ సభ్యుడు శంషుద్దీన్, ఎంహెచ్ఒ విష్ణుమూర్తి,వైసీపీ నాయకులు కాగజ్ ఘర్ రిజ్వాన్, దాదా ఖలేందర్, దాదు,కుళ్లాయి స్వామి, రియాజ్, కాకర్ల శీన, ఇమ్రాన్ తోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అహుడ కొరడా..

### అనధికార లేఔట్‌లపై ఉక్కు పాదం..

### చైర్మన్ టి సి వరుణ్ ఆదేశాలతో కదిలిన యంత్రాంగం...

### ఇప్పటికే మూడు లేఔట్లకు నోటీసులు...

### తాజాగా 6 అనధికార లేఔట్లలో రాళ్ల తొలగింపు...

### నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు..

### చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్మన్ శివ నారాయణ శర్మ అల్టిమేటం..





**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** అహుడ చైర్మన్ టిసి వరుణ్ తన పనితనంలో మరింత వేగం పెంచారు. అహుడ ఆదాయానికి గండి కొడుతూ... ఎలాంటి వసతులు లేకుండా ప్రజలను మభ్యపెడుతూ.. ఏర్పాటు చేసిన అనధికార లేఔట్లపై ఉక్కు పాదం మోపుతున్నారు. గత నెల ఫిబ్రవరి 25న ప్లానింగ్ అధికారులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, అనధికార లేఔట్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించిన విషయం విధితమే. ఈ నేపథ్యంలోనే ప్రత్యేకంగా ఏర్పడిన మూడు బృందాలు అహుడ పరిధిలోని 13 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నాయి. మార్చి 7వ తేదీ కందుకూరు ఎంఐజి లేఅవుట్ సమీపంలో అనాధికారికంగా వేసిన మూడు లేఔట్లలో రాళ్లు తొలగించి నోటీసులు జారీ చేశారు. తాజాగా శనివారం కమ్మూరు గ్రామంలోని హిబా టౌన్షిప్ లేఅవుట్ సర్వేనెంబర్ 500, బ్రాహ్మణపల్లి సంసిది లేఅవుట్ సర్వే నంబర్ 117, అదేవిధంగా కమ్మూరు గ్రామంలోని సర్వేనెంబర్ 561, సర్వేనెంబర్ 555, సర్వేనెంబర్ 504, సర్వే నంబర్ 498లో వేసిన అనధికార లేఔట్లలో ప్లానింగ్ ఆఫీసర్ ఇషాక్, జూనియర్ ప్లానింగ్ ఆఫీసర్ హరీష్ చౌదరి, స్థానిక సిబ్బంది, బ్రాహ్మణపల్లి పంచాయతీ కార్యదర్శి హరినాథ్‌లు రాళ్లను తొలగించారు. ఆయా పంచాయతీల కార్యదర్శులు వెంటనే అనధికార లేఔట్ లో వేసిన యజమానులకు నోటీసులు జారీ చేయాలని, ఎలాంటి భవన నిర్మాణాలకు అనుమతి ఇవ్వకూడదని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ టిసి వరుణ్ మాట్లాడుతూ.. అహుడ పరిధిలో అనధికార లేఔట్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలకు సకల వసతులు కల్పించి అన్ని అనుమతులు తీసుకోవాలని, నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తప్పవని చైర్మన్ టి సి వరుణ్, వైస్ చైర్ పర్సన్ శివ నారాయణ శర్మ అల్టిమేటం జారీ చేశారు.







# ఎవరా బలమైన శక్తి!?

▸▸ మొదటి పేజీ తరువాయి

సామాన్యంగా ఎంతోమందికి ఎన్నో కోర్టు ఆర్డర్స్ వచ్చిన ఆ స్థలాన్ని ఖాళీ చేయించి వారి స్వాధీనం చేసుకున్న వారు చాలా అరుదు. అదే పొలిటికల్‌గా బడా లీడర్ల మద్దతు ఉంటే ఏ పాటి ఆర్డర్ అయినా ఇట్టే అమలు చేస్తారు అన్నది ఈ సంఘటనను చూస్తే ఎవరికైనా ఇట్టే అర్థం అవుతుంది. ఇదిలా ఉంటే ప్రస్తుతం ఆ ప్రదేశంలో సెంటు ధర 40 లక్షలు పైమాట, అందులోనూ అదే లైన్‌లో భారీ షాపింగ్ కాంప్లెక్స్ పడుతున్నాయి. ఇదే ప్రస్తుతం ఆ ప్రాంతంలోని వాసులకు శాపమై మారిందా, వారి ఇల్లు తొలగించిన చోట మరో సీఎంఆరో, ఆర్ఎంసీనో ఏర్పాటు కాబోతుందా అన్న బహిరంగ ఆరోపణలు లేకపోలేదు. మాజీ ఎమ్మెల్యే చేసిన విమర్శలో నిజం ఎంత? ఫ్యాక్షన్ చరిత్రతో రూ. వేల కోట్లు సంపాదించిన వారిలోని ధన ఆశ ఇంకా తగ్గలేదని, అనంత నగర నడిబొడ్డున ఉన్న విలువైన స్థలాల లాగే కళ్యాణదుర్గం రోడ్డులో కూడా కోరుకుంటున్నారనీ, అందులో భాగమే 40 ఏళ్ల ఇల్లును కూల్చేందుకు వెనుకండి మద్దతు తెలిపి ఆ భూమి వారసులు అని చెప్పుకునే వారితో రాయించుకుని మరో షాపింగ్ కాంప్లెక్స్ కు పునాది వేస్తున్నట్లు ఆ మాజీ ఎమ్మెల్యే ఆరోపించారు. మరి ఇందులో వాస్తవం ఎంత అన్నది రాప్తాడు ముఖ్య ప్రజా ప్రతినిధి ఖండించకపోవడం వెనక ఆంతర్యం అవగతం కావడం లేదు. రెవెన్యూ అధికారులు ఏమంటున్నారంటే కోర్టు ఉత్తర్వులు మేరకే సొంత భూమి యాజమానులకు మద్దతుగా నిలబడ్డామని, ఈ ల్యాండ్ ఇష్యూ 1983 నుండి నడుస్తుందని, ఇటీవల మార్చిలో హైకోర్టు సీరియస్ కావడంతో తాము చర్యలకు పూనుకున్నామని, వాస్తవానికి 1990 లోనే గొల్లపల్లి లక్ష్మీకాంతమ్మ, నరసయ్య లు ఈ స్థలం తమది అని జిల్లా కోర్టు హైకోర్టును ఆశ్రయించారని, అది కూడా ల్యాండ్ గ్రాఫిక్ చట్టం కింద కేసు నమోదు చేశారని చెప్పారు, వారి తదనంతరం కూడా వారి వారసులైన హరిప్రసాద్ నాగేంద్ర శ్రావణ్ లు కోర్టు ద్వారా ఆ స్థలాన్ని ఖాళీ చేయించేలా ఆర్డర్స్ ను తెచ్చుకుని అదే కోర్టు నుండి రెవెన్యూ వారికి ఆర్డర్స్ వేశారన్నారు. కోర్టు ఉత్తర్వుల మేరకే తాము ఆ ప్రాంతంలోని ఇళ్లను తొలగించి స్థల యాజమాన్యకు భూమిని అప్పగించడం జరిగిందన్నారు. ఇదిలా ఉంటే బాధితుల ఆరోపణలు మరోలా ఉన్నాయి. నియోజవర్గంలోని ఒక బలమైన శక్తి వారసులుగా చెప్పుకునే వారి నుండి ఈ ల్యాండ్ ను బినామీ పేరుతో రాయించుకొని భారీ షాపింగ్ కాంప్లెక్స్ బీజం వేస్తుందన్న ఆరోపణలు చేస్తున్నారు. అసలు అ వారసుల నుండి ఎవరు ఈ స్థలాన్ని ఎవరి పేరుతో చేయించుకున్నారు, ఆ వెనకున్న శక్తి యొక్క బినామీ ఎవరు అన్నది అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియాల్సి ఉంది.



IN THE HIGH COURT OF ANDHRA PRADESH :: AMARAVATI
(Special Original Jurisdiction)

THURSDAY, THE FIFTH DAY OF DECEMBER
TWO THOUSAND AND TWENTY FOUR

PRESENT
THE HONOURABLE SRI JUSTICE RAVI CHEEMALAPATI

WRIT PETITION Nos: 7840, 10451, 11540, 11561, 11606, 11608, 11625, 11635, 11669, 11712, 12301 and 24891 of 2021

WRIT PETITION NO: 7840 OF 2021

Between:

1. G. Hari Prasad, S/o. Late G. Subratnanayam, Aged about 49 years, R/o. D.No.6-1-126-13, Lakshmi Nagar, Anathapuramu Town, Anathapuramu District, Andhra Pradesh.
2. G. Narendra Babu, S/o. Late GV Sastry, Aged about 44 years, R/o. D.No.6-1-126-14, Lakshmi Nagar, Anathapuramu Town, Anathapuramu District, Andhra Pradesh.
3. G.L.N. Sravan Kumar, S/o. Late. G. Chandra Sekhar, Aged about 31 years, R/o. D.No. 3/113, 3rd Road, Ananthapuramu Town, Ananthapuramu District, Andhra Pradesh.

...Petitioners

AND

1. State of Andhra Pradesh, Rep. by its principal Secretary Revenue Department, Secretariat, Velagapudi, Amaravathi.
2. District Collector, Ananthapuramu District at Ananthapuramu.
3. Revenue Divisional Officer, Ananthapuramu Division, Ananthapuramu District.
4. Tahsildar, Ananthapuramu Mandal, Ananthapuramu District.

...Respondents

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue a writ, order or direction more particularly one in the nature of WRIT OF MANDAMUS declaring the inaction on the part of respondents, particularly 3rd respondent to enforce the Hon'ble Court

## మైనార్టీలపై కూటమి ప్రభుత్వం కపట ప్రేమ

### - వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త దీపికమ్మ



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హాజ్ యాత్ర పై కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలపై మండిపడ్డ హిందూపురం వైఎస్ ఆర్సిపి సమన్వయకర్త టి యన్ దీపికమ్మ ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అనంతపురం ఉమ్మడి జిల్లాకు 2500 మందికి హాజ్ యాత్ర కు అనుమతులు ఇస్తుంటే ప్రస్తుతం 97 మందికి హాజయాత్రకు అనుమతినివ్వడం చంద్రబాబుకు మైనార్టీలపై ఉన్న కపట ప్రేమకు నిదర్శనమని హజ్ యాత్రికులకు పడుతున్న అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించాలా ఒకే ఒక్క రోజులో జీవో ఇచ్చిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఈవీఎంలతో గెలిచిన తనకు ప్రజలతో పనేంటని మైనార్టీ సోదరులకు చంద్రబాబు అన్యాయం చేస్తున్నాడని హజ్ యాత్ర ఎంబర్ కేషన్ పాయింట్ ను రాష్ట్రంలో లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం చేస్తోంది దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ విభాగం అధ్యక్షులు చాంద్ బాషా, రాష్ట్ర కురుబ వర్కింగ్ ప్రెసిడెంట్ . శివ, జిల్లా కార్యదర్శి తిప్పేరుద్రయ్య, కౌన్సిలర్ నాగరాజు, 32 వార్డ్ ఇన్చార్జ్ హుమయున్, సహేరా బాను, ఇనాయత్, ఆసిఫ్, నూరుల్లా, సాదిక్, సఫివుల్లా, రఫీక్, సుహేల్, రజాక్ పాల్గొన్నారు.

## ఎండ తీవ్రత కు గురికాకుండా జాగ్రత్తలు పాటించండి

### డియంహెచ్ ఓ..డా.ఈ.బి.దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : వేసవికాలం కారణంగా ఇటీవల జిల్లాలో ఎండ తీవ్రత అధికమవుతున్న పరిస్థితుల్లో వివిధ రంగాల్లో పనిచేస్తున్నటువంటి కార్మికులు, రైతులు, వ్యవసాయ పనులు చేయు కూలీలు, భవన నిర్మాణ కార్మికులు, ఇటుకుల బట్టి దగ్గర పనిచేయు కార్మికులు,పశువులు, గొర్రెలు , మేకల కాపర్లు, మరి ముఖ్యంగా వృద్ధులు, పసిపిల్లలు, గర్భిణీ స్త్రీలు, ఎండల తీవ్రత నుంచి రక్షణ పొందాలని ఉదయం10 గంలోపు సాయంత్రం 4 గంటల తరువాత వేళలలోనే పనులు ముగించుకోవాలని కోరారు.తప్పని పరిస్థితిలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు -తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలను ధరించడం. -తలకు టోపీ పెట్టుకోవడం, ం-రుమాలు చుట్టుకోవడం, ంఉప్పు కలిపిన మజ్జిగ, గ్లూకోజు నీటిని మరి ముఖ్యంగా ఓరల్ రీహైడ్రేషన్ నీటిని తాగడం , నిమ్మరసం తాగడం చేయాలని కోరారు.

## ఎంపీకు కృతజ్ఞతలు తెలిపిన బేడ, బూడగ జంగం సంఘం నాయకులు



అనంతపురము మేజర్ న్యూస్ : రాష్ట్రంలో బేడ బూడగ జంగం కులాస్థులను ఎస్సీ జాబితాలో చేరుస్తూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అసెంబ్లీ, శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి కేంద్రానికి పంపించడంతో జిల్లా బేడ బూడగ జంగం సంఘం నాయకులు శనివారం అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణను ఆయన నివాసంలో పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ బేడ,బూడగ జంగం కులాస్థులు కుల ధృవీకరణ పత్రాలు లేక పడుతున్న ఇబ్బందులను అనేక మార్లు ఎంపీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లామని, వారి వెంటనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి ఎస్సీ జాబితాలో చేర్చి మా కులాస్థులకు న్యాయం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏపీ బేడ బుడ్గజంగం సంక్షేమ సంఘం కార్యదర్శి సిరిశాల, శిరీషాల నారాయణస్వామి ,బలగోల్ల మారన్న, సిరిగిరి సురేష్ ,కుల్లాయప్ప ,రమేష్ , తదితరులు పాల్గొన్నారు.

## భూ సేకరణకు గ్రామసభ ఏర్పాటు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని జాతీయ రహదారి 342 కు సంబంధించిన మూడో నోటిఫికేషన్ జారీ చేయడమైనది అందులో భాగంగా బుక్కపట్నం ఎమ్మార్వో షాబుద్దీన్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు అనంతరం భూసేకరణ జరుగు సర్వే నంబర్లు రైతుల వివరాలు చదివి వినిపించడం జరిగింది అనంతరం ఏవైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో షాబుద్దీన్ , డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు వీఆర్వోలు బెల్లం లక్ష్మీనారాయణ పెద్దన్న శిరీష బాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# పీఏ బీఆర్ డ్యామ్‌లో 5.40 లక్షల చేప పిల్లలను వదిలిన కలెక్టర్

### - మత్స్య సంపదకు అధికారులకు కృషి చేయాలి - మత్స్య సంపద సహకార సంఘాలకు 40 శాతం సబ్సిడీ



కూడేరు మేజర్ న్యూస్: మండల పరిధిలోని కొర్రకోడు పీఏబీఆర్ డ్యామ్ కు శనివారం రోజున జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయడంతో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్ సాగర్ స్వాగతం పలికారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో 40 శాతం సబ్సిడీతో మత్స్య సహకార సంఘాలకు చేప పిల్లను (సీడ్ స్టాకింగ్) పంపిణీ చేస్తుందని మత్స్య శాఖ సహకార సంఘాల కమిటీలు అభివృద్ధి లక్ష్యంగా మత్స్య సహకార సంఘాల కమిటీ సభ్యులతో కలిసి జిల్లా కలెక్టర్ 5.40 లక్షల చేప పిల్లలను పీఏబీఆర్ డ్యాం నందు వదలడం జరిగింది. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు మత్స్య సంపద పెంచే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్. పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా 2024-25 సంవత్సరంకు డ్యాములు చెరువుల నందు 40% సబ్సిడీతో చేప పిల్లలు(80-100%వీవీ%) వదులు కార్యక్రమంలో భాగంగా కొర్రకోడు గ్రామ సమీపాన పిఏబిఆర్ డ్యామ్ వద్ద మత్స్య సహకార సంఘాల ఆధ్వర్యంలో 5.40 లక్షల చేప పిల్లలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పిఏబిఆర్ డ్యామ్ లో వదలడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పి.ఏ.బి.ఆర్ రిజర్వాయరు 2700.00 హెక్టార్ల విస్తీర్ణం కలిగి వున్నదని. ఈ రిజర్వాయరు నందు 2024-25 సంవత్సరమునకు గాను 5. 00 లక్షల చేపపిల్లలు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా సీడ్ స్టాకింగ్ కమిటీ సభ్యులు మరియు ప్రజల సమక్షంలో ఉచితంగా వదలడం కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు పీఏబీఆర్ డ్యాం నందు నీరు పుష్కలంగా ఉన్నందున వారికి అదనంగా 10 లక్షల చేప పిల్లలను సరఫరా చేయవలసిందిగా మరియు కొర్రకోడు గ్రామంలో మత్స్య సహకార సంఘాల కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. దీనికి సంబంధించి ప్రభుత్వానికి నివేదికలు తయారుచేసి పంపవలసిందిగా అధికారులకు సూచించారు.

పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో మైనర్ ఇరిగేషన్ 21 చెరువులకు గాను 2927.4 హెక్టార్ల మరియు 02 రిజర్వాయర్లకు గాను 6403.02 హెక్టార్ల విస్తీర్ణం కలవు. వీటి యందు గల మత్స్య సంపదను ప్రతి ఫసలీ సంవత్సరమునకు లీజు మొత్తం నిర్ణయించి కలెక్టరు ఆమోదంతో లీజుకు ఇవ్వబడును. అందులో 50 శాతం వాటా ధనము నీటి వినియోగదారుల సంఘాలకు, 30 శాతం వాటాధనము సంబంధిత గ్రామ పంచాయతీలకు, 20 శాతం వాటాధనము మత్స్యశాఖ వారికి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పి.ఏ.బి.ఆర్ మత్స్య అభివృద్ధి అధికారి పరిధిలో 1434 వ ఫసలీనకు 23 చెరువులకు గాను నీరు వచ్చిన 15 చెరువులను మత్స్యసహకార సంఘములకు గుత్తకు ఇవ్వడమైనది. తద్వారా రూ.6,69,111/- ఆదాయం వచ్చినది వీటి ద్వారా 2884 మెట్రిక్ టన్నుల చేపల ఉత్పత్తి పొందడం జరిగినదని,పి.ఏ.బి.ఆర్ పరిధిలోనే 11 మత్స్య సహకార సంఘములు మరియు 03 మహిళా మత్స్య సహకార సంఘం కలవని, మొత్తం 1134 మత్స్యకారులు కలరని, ఇందులో 50 సంవత్సరములు పై బడిన మత్స్యకారులకు 144 మందికి మత్స్యకార యన్.టి.ఆర్. భరోసా పింఛను కానుక ద్వారా రూ.4,000/- ప్రతి నెల లబ్ది పొందుతున్నారని, పి.ఏ.బి.ఆర్ పరిధి నందు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకము ద్వారా జనరల్ కు 40%, మహిళ, మరియు యస్.సి వారికి 60% సబ్సిడీ ద్వారా 13 చిన్న తరహా చేపల కొట్టులు ఏర్పాటు చేయడం జరిగినదని, అలాగే ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారులకు ప్రభుత్వ ప్రమాద భీమా ద్వారా 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగినదని ప్రభుత్వం మత్సకారులకు అనేక విధాలుగా సహాయ సహకారాల అందిస్తున్నదిని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ యాదవ్, డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డ్వామా పీడీ సలీమ్ భాష, తహసిల్దార్ మహబూబ్ బాషా, ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస నాయక్, ఎఫ్డిఓ పీఏబీఆర్ పెద్ద బాబు నాయక్ అధికారులు, ప్రజా ప్రతినిధులు మత్స్యకారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమ పథకాలపై సర్వసభ్య సమావేశంలో చర్చ..

### - గ్రామాల్లో సమస్యలపై అధికారులను ప్రశ్నించిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు

### -అధికారులు ఇంగ్లీషులో వివరాలను చదువుకుంటూ వెళ్లిపోతే సభ్యులకు ఎలా అర్థమవుతుంది?

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాల పై శనివారం జరిగిన అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. మండల ఎంపీపీ వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో జెడ్పిటిసి చంద్రకుమర్, ఎంపీడీవో పి.దివాకర్, వైస్ ఎంపిపి, వివిధ శాఖల మండల అధికారులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. సమావేశంలో మండలంలోని ఐసిడిఎస్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీ రాజ్, విద్యాశాఖ, అగ్రికల్చర్, వైద్య, వెలుగు, హౌసింగ్, వెటర్నరి, విద్యుత్ శాఖ, కార్మిక శాఖ, సీఎస్‌డిటిసిలు తమ శాఖల తరుపున ప్రభుత్వం నుండి అందిస్తున్న పథకాలు, అభివృద్ధి పథకాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా కొందరు అధికారులు తమ శాఖల అభివృద్ధి, సంక్షేమ పథకాల పేర్లను,వివరాలను ఇంగ్లీషులో చెప్పడం, చదవడంతో ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు అర్థం కాక కేవలం అధికారుల మోహాలు చుసుకుంటూ ఉండిపోయారు. సర్వసభ్య సమావేశంలో ఎంపిటిసిలు, సర్పంచ్‌లు ఎక్కువశాతం గ్రామీణ నిర్లక్ష్యరాస్యులు, తెలుగు కూడా పూర్తి చదవడం రాని సభ్యులకు అర్థమయ్యేలా చెప్పాల్సిన అధికారులు కేవలం తమ శాఖల వివరాలను చకచక చెప్పుకుంటూ వెళ్లిపోయారు. కొందరు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు మాత్రమే తమ పరిధిలో సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో రాజీవ్ కాలనీ ఎంపిటిసి 01 సంధ్యా మాట్లాడుతూ పంచాయతీ పరిధిలో జరిగిన సిసి రోడ్డు పనులకు



సంబంధించి శిలాఫలకం ఏర్పాటులో స్థానిక ప్రజాప్రతినిధిగా తన పేరు వేయకుండా కేవలం ఎంపిటిసి 02 వేయడం ఎంత వరకు సమంజసమని, తాము ప్రజల చేత ఎన్నుకోబడ్డామని, ఇలా అవమానించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. చియ్యేడులో తాగునీటి సమస్య ఉందని పరిష్కరించాలని సర్పంచ్ గంగాధర్‌రెడ్డి, కక్కలపల్లి పంచాయితీలో అనేక ఏళ్లుగా పనిచేస్తున్న వాటర్‌మెన్‌ను తొలగించి కొత్త వ్యక్తి పెట్టడంతో అతనికి సరైన అవగాహన లేక కాలనీ ప్రజలకు నీరు సక్రమంగా అందడం లేదని సర్పంచ్ క్రిష్టయ్యా. పూలకుంట గ్రామంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని సర్పంచ్ కృష్ణారెడ్డి అధికారులను నిలదీశారు. ఎంపిడివో దివాకర్ స్పందింస్తూ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో పంచాయితీ కార్యదర్శులు, అధికారులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



గోరంట్ల, మేజర్ న్యూస్ : ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో ప్రజల దాహార్తిని తీర్చడం కోసంగోరంట్ల మండలం పాలసముద్రం ఒడిగేపల్లి పంచాయతీలకు చెందిన జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో పాలస ముద్రం క్రాస్ లో చలివేంద్రం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి ధిగా గోరంట్ల సీఐ బోయ శేఖర్ హాజరయ్యారు. వారితో పాటు జనసేన పార్టీ మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శి సురేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్, కార్యక్రమాల కమిటీ పొగతోట వెంకటేష్, గొల్లపల్లి అనిల్, చౌడేశ్వరి కాలనీ శ్రీనివాసులు, రమేష్, నాగభూషణ హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు దేవుల చెరువు రమేష్, గొల్లపల్లి శివ, మంజునాథ్, పాలసముద్రం మహేష్ రెడ్డి, వజీర్, మనోహర్, మూర్తి, గంగాధర్, బాబా, చైతు, శంకర్, సుధా, రాజు, గోపి, హర్ష, గిరి, వినోద్ పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ సురేష్ రక్తదానం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గర్భవతికి ఏ పాజిటివ్ రక్తం అవసరమని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం కల్పించారు. హిందూపురం స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ సురేష్ సమాచారం తెలుసుకొని ప్రభుత్వాసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి మానవత్వం చాటుకున్నారు. కానిస్టేబుల్ సేవా గుణాన్ని పలువురు పోలీస్ అధికారులు అభినందించారు. సమయానికి రక్తదానం చేసిన కానిస్టేబుల్ సురేష్ కి బాధిత మహిళా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## మాగేచెరువు గ్రామంలో గ్రామ సభ



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : మండలంలోని నాగేశ్వరావు గ్రామ పంచాయితీలు గ్రామసభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సర్పంచ్ బి నర్సింహులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత శాఖ మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని మాగే చెరువు పంచాయతీ గ్రామంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 సర్వే పై మాగే చెరువు గ్రామంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామ సభకు గ్రామ సర్పంచ్ బి నరసింహులు పి4 సర్వే పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించడం పేదరికంలో ఉన్న వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని సర్పంచ్ నరసింహులు, విఆర్ఓ సోము నాయక్ పంచాయతీ ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాగునిటీ సంఘ అధ్యక్షులు తిమ్మప్ప, సచివాలయం సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ రామాంజనేయులు, ప్రజలు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశమంటే ఇంత నిర్లక్ష్యమా ?

### -12:30 గంటలకే సగం కుర్చీలు ఖాళీ..



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : మూడు నెలల ఒకసారి మండల స్థాయిలో నిర్వహించే సర్వసభ్య సమావేశానికి ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ పరిధిలోని ప్రజల సమస్యలను సర్వసభ్య సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి, అభివృద్ధి పనుల అమలుకు ఎంతో దోహదపడుతుంది. ఇంతటి ప్రాధాన్యత కలిగిన అనంతపురము రూరల్ మండల సర్వసభ్య సమావేశంలో శనివారం కొందరు మండల స్థాయి అధికారులు, పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిల నిర్లక్ష్యం, సమయపాలన పాటించకపోవడం కొట్టొచ్చినట్టు కనిపించింది. ఉదయం 10 గంటల అంతా సమావేశానికి హాజరుకావాలని ఎంపీడీవో సర్క్యులర్, పత్రికల ద్వారా సమచారం అందించారు. పలు శాఖల అధికారులు సమయ పాలన పాటించకుండా 10 గంటల నుండి 11 గంటలు, 12 గంటల వరకు వస్తూనే ఉన్నారు. సర్పంచ్‌లు, ఎంపిటిసిలది కూడా ఇదే పరిస్థితి. 12:30 గంటలకు సర్వసభ్య సమావేశం సగం ఖాళీ కూర్చీలతో దర్శనమిచ్చింది. దీన్ని బట్టి చూస్తే కొందరు అధికారులకు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు సభ్యసమావేశమంటే ఇంత నిర్లక్ష్యము, ఎంత అశ్రద్ధ ఉందో అర్థమవుతుంది. వచ్చే మండల సర్వసభ్య సమావేశం నుంచైనా సీరియస్‌గా సాగేలా చూడాల్సిన బాధ్యత ఎంపిడివోపై ఉంది.

## బహిరంగ వేలంపాట వాయిదా



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పురపాలక సంఘ పరిధిలోని 2025-26 సంవత్సరమునకు దినవారపు మార్కెట్ జంతు వలసలకు సంబంధించిన బహిరంగ వేలం పాట ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు వాయిదా వేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఎన్. ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 22వ తేదీన జరగాల్సిన ఈ బహిరంగ వేలం కొన్ని అనివార్య కారణాల వలన రద్దు చేయడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల వేలం పాటదారులు ఈ నెల 25వ తేదీన హాజరు కావచ్చునని తెలిపారు. ఈ అవకాశాన్ని ఆసక్తి గల వ్యాపారస్తులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# అమ్మాయిలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు

**- బాల్య వివాహాలకు దూరంగా ఉండండి, చదువుకు ప్రాధాన్యత ఇవ్వండి: సీనియర్ సివిల్ న్యాయమూర్తి గీతావాణి**

చెన్నేకొత్తపల్లి, మేజర్ న్యూస్ : మండలం ఎర్రోని పల్లి గ్రామంలో ఆర్.డి.టి ఆధ్వర్యంలో హై కోర్టు ఆదేశాల మేరకు ధర్మవరం మండలం లీగల్ సర్వీస్ అథారిటీ వారు న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీనియర్ సివిల్ న్యాయమూర్తి గీతావాణి , ఆర్ డి టి రిజినల్ డైరెక్టర్ ప్రమీల కుమారి, జూనియర్ సివిల్ న్యాయమూర్తి పి.వి.హరీష్, రామగిరి సి ఐ శ్రీధర్ విచ్చేశారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి గీతావాణి మాట్లాడుతూ బాలలను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది, అలాగే బాలలు కూడా తమ హక్కులను మరియు బాధ్యతలను తెలుసుకొని నేటి బాలలే రేపటి పౌరులు అన్నట్టుగా భవిష్యత్తు లో ప్రతి ఒక్కరు అత్యున్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. ఖైదీల సంక్షేమం కోసం ప్రతి నెల ధర్మవరం సబ్ జైలు సందర్శించి వారి బాగోగులు తెలుసుకొని వారి ప్రవర్తనలో మార్పు కోసం ప్రయత్నం చేయడం జరుగుతుంది అని వారు తెలిపారు. ఆర్ డి టి రిజినల్ డైరెక్టర్ ప్రమీల కుమారి మాట్లాడుతూ



ఆర్ డి టి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పించడం జరుగుతుందనారు.ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలత్రిపుర సుందరి, చరణ్, హేమంత్, ఆర్ డి టి మహిళా అభివృద్ధి విభాగం టీం లీడర్ ఆదినారాయణ, ఆర్ డి టి ఏరియా టీం లీడర్ శ్రీనివాసులు,ఆర్ డి టి సిబ్బంది శారద, మురళి,గీతావాణి, ప్రధానోపాధ్యాయులు మంజులా వాణి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హామీ ఇచ్చారు... నెరవేర్చారు

**- చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తున్న ఘనత కూటమి ప్రభుత్వందే**



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో రైతాంగం తర్వాత రెండవ స్థానంలో ఉన్న వృత్తిగా ఉపాధిగా నిలుస్తున్న రెండవ వృత్తి చేనేత వృత్తిని అలాంటి వృత్తిలో విద్యుత్ 200 యూనిట్లు ఉచితంగా ఇవ్వడం 500 వరకు ఉచితంగా ఇవ్వడం కూటమి ప్రభుత్వానికి దక్కిందని తొగట వీర క్షత్రియ సంఘం సిసి హరి దాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ చేనేత కార్మికులకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా ఇస్తామని నాడు హామీ ఇచ్చారు. మంత్రి లోకేష్ నేడు ఆ హామీ అమలు చేస్తు జీఓ జారీ చేయడం ఎంతో శుభ పరిణామం, స్థానిక మంత్రి బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, మంత్రి సవితమ్మ అక్క సహకారంతో నేడు రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ లభిస్తోంది. భవిష్యత్తులో నేతన్నలు నేసే చీరలకు మంచి గిట్టుబాటు ధరలు కల్పించి, చేనేత వ్యవస్థకు మళ్ళి పూర్వ వైభవం తీసుకు రావాలని, చేనేతలకు వ్యక్తిగత ఋణాలు మంజూరు చేయించాలని, ప్రతి చేనేతకు సొంత ఇళ్ళు ప్రభుత్వమే నిర్మించి ఇచ్చేలా కృషీ చేయాలని కోరుకుంటున్నాను.

## సకాలంలో విద్యుత్ బకాయిలు చెల్లించండి.

### - ఎస్ఈ సురేంద్ర కుమార్



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:-విద్యుత్ బకాయిలకు సంబంధించి ప్రభుత్వం నుంచి జిల్లాకు 300 కోట్లు రావాల్సి ఉందని ఎస్ ఈ సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. శనివారం జిల్లా విద్యుత్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం విడతలవారీగా మొత్తాన్ని మంజూరు చేస్తుందన్నారు. 17 కోట్ల రూపాయలు ప్రైవేట్ నుంచి వసూలు చేయాల్సి ఉందన్నారు. అదేవిధంగా ఎస్సీ ఎస్టీలకు సంబంధించి 200 యూనిట్లు దాటి ఎవరు విద్యుత్ వారిన వాళ్లు బిల్లులు చెల్లించాల్సి ఉంటుందన్నారు. రోజు వివిధ ప్రాంతాల్లో ఎస్సీ ఎస్టీలకు ఈ అంశంపై అవగాహన కల్పిస్తామ న్నారు. అదేవిధంగా అక్రమంగా విద్యుత్ వాడుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు ఒక టీం పని చేస్తుందన్నారు. అతనకు లోడ్ విద్యుత్తు వాడుతున్న వారు కూడా ఖచ్చితంగా చార్జీలు చెల్లించాల్సి వస్తుందన్నారు.

## 25న బ్లూ మూన్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

### - 25 ప్రముఖ కంపెనీలు ప్రతినిధులు రాక

కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సహకారంతో ఈనెల 25న అనంతపురం రోడ్డులో ఉన్న బ్లూ మూన్ డిగ్రీ కళాశాల నందు లో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ మంచి శివశంకర్ తెలిపారు. ఈ అవకాశాన్ని కదిరి ప్రాంతాలతో పాటు జిల్లాలోని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జాబ్ మేళా 18 నుంచి 35 సంవత్సరాల నిరుద్యోగ యువతీ యువకులు అర్హులని, ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. జాబ్ మేళాలో 25 కంపెనీ ల ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక చేస్తారని తెలియజేశారు. అర్హత సాధించిన అభ్యర్థులకు పదివేల నుంచి 40 వేల వరకు జీతం ఉంటుందని వివరించారు. మరిన్ని వివరాలకు 9390176421, 9182288 465 సంప్రదించవచ్చని తెలియజేశారు

## ఫారం ఫండ్ పనులు ప్రారంభం



చెన్నేకొత్తపల్లి మేజర్ న్యూస్) ప్రపంచ జల దినోత్సవంలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చెన్నేకొత్తపల్లి గ్రామానికి చెందిన రైతు రాయ దుర్గం సునీత పొలంలో ఫారం పాండ్ ఏర్పాటు సంబంధించి భూమి పూజ పనులను ప్రారంభించిన ఇంచార్జ్ ఎంపీడీవో అశోక్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ గోవిందరాజు నాయక్, ఈసీ మంజునాథ్, టి ఏ లింగమయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ అంకె అక్కులప్ప, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో టీటీడీ కల్యాణ మండపంలో శ్రీ సద్గురు యోగి నారాయణ సమితి ఆధ్వర్యంలో బెంగళూరు ఎమ్ఎస్ రామయ్య హాస్పిటల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంలో పాల్గొన్న మునిసిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, స్థానిక ఎంఎల్ఏ వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం పుర, ప్రజలందరూ ఉచితంగా ఏర్పాటు చేసిన వైద్య సేవలను అనారోగ్యంతో బాధపడుతున్న ప్రతి ఒక్కరూ ఉచితంగా డాక్టర్ ను సంప్రదించి ఉచితంగా మందులు తీసుకోవాలని, నెలకు ఒకసారి ఇలాంటి ఉచిత వైద్య శిబిరంను పుర ప్రజల కోసం ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సద్గురు యోగి నారాయణ సమితి ప్రెసిడెంట్ రవి శంకర్, జనసేన హిందూపురం ఇంచార్జీ ఆకుల ఉమేష్, రిటైర్డు ఆర్.ఐ. శంకర్, రాజ్యలక్ష్మి మోహన్, మహేష్, డాక్టర్లు పాల్గొన్నారు.

## ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

### - ఎస్ఐ రంగడు యాదవ్



పరిగి మేజర్ న్యూస్:ఐపీఎల్ 2025 ఈనెల శనివారం 23వ తేదీన ప్రారంభం అయింది పరిగి మండలం వ్యాప్తంగా ఉన్న యువత ఐపీఎల్ బెట్టింగ్ లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్ఐ రంగడు యాదవ్ హెచ్చరించారు ఎవరైనా ఎక్కడైనా బెట్టింగ్ ఆడుతున్నట్లు తెలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అదేవిధంగా సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు .బెట్టింగ్ మోజులో పడి అందిన కాడికి అప్పులు చేసి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.

## ఎస్సీ వర్గీకరణ..మందకృష్ణతోనే సఫలీకృతం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మూడు దశాబ్దాల మాదిగ ల చిరకాల స్వప్నం ఎస్సీ వర్గీకరణ ను కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేసి ఆమోదం తెలిపి నందు కు శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్లో కూటమి నేతలకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, పవన్ కళ్యాణ్ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహిం చారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్, భావన్న, రమణ, కత్తి ఆనంద్ లు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి నేడు ఆ హామీని నెరవేర్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఎమ్మార్పీఎస్ అధినేత మందకృష్ణ మాదిగ కు పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పలక గంగన్న, శ్రీనివాసులు, ఎర్రదొడ్డప్ప, కిష్టప్ప, ఎర్రదొడ్డి లక్ష్మీపతి, చౌడప్ప, రామాంజి, డప్పు నరేష్, మేస్త్రి నరసింహులు, నవాబు కోట రమణ, ఎమ్మార్పీ నరసింహులు, నారప్ప గారి పల్లి వెంకటేష్, జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి ద్వారా ఫారం పండ్స్ నిర్మాణానికి భూమిపూజ



మడకశిర, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని మెళవాయి గ్రామంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శనివారం ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా రైతు సుబ్బరాయప్ప పొలంలో ఉపాధి హామీ పథకం ద్వారాఫారం ఫండ్ నిర్మాణానికి సర్పంచ్ రంగనాథ్, మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, ఏపీడి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భూగర్భ జలాలు పెంచుకోవడం కోసం నీటి నిలువ కుంటలు త్రవ్వకం చేపట్టేమన్నారు. ప్రతి పంచాయతీలో మూడు నుంచి ఐదు వరకు నీటి కుంటలు నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు చేపట్టేమన్నారు. వర్షం పడినప్పుడు నీరు కుంటలో నిలువ ఉండి నీటిమట్టం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, మల్లికార్జున, ఫీల్డ్ అసిస్టెంట్ లు గోవిందప్ప , రంగనాథ్, ఉపాధి కూలీలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## 31లోపు రేషన్‌కార్డు దారులు ఈ కేవైసీ చేయించుకోండి : తహసిల్దార్



గార్లదిన్నె మేజర్ న్యూస్ : గార్లదిన్నె మండలంలోని అన్ని గ్రామాల రేషన్ కార్డుదారులు ఈనెల 31వ తేదీలోపు చేయించుకోవాలనితాసిల్దార్ ఈరమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేవైసీ రేషన్ కార్డులోని కొంత మంది సభ్యులందరూ ఈ నెల 31వ తేది లోపు ఈ కేవైసీ చేయించుకోవాలని అనంతపురము సంయుక్త కలెక్టర్ వారు సూచించారు. రైస్ కార్డ్స్ కు సంబంధించి 6528 మంది సభ్యులు ఇప్పటికీ ఈ కేవైసీ చేయించుకోలేదని ఈ కేవైసీ చేయించుకున్న వారికి మాత్రమే ఏప్రిల్ లో నిత్యావసర సరుకులు అందుతాయన్నారు. ఈ కేవైసీ చేయించుకోని వారి జాబితా సంబంధిత గ్రామ చౌకధరల దుకాణపు డీలరు, సచివాలయ గ్రామ రెవెన్యూ అధికారి, సి ఎస్ డి టి వద్ద ఉంటుంది. వారిని సంప్రదించి, సంబంధిత గ్రామ చౌక ధాన్యపు దుకాణపు డీలరు వద్ద గల ఈపాస్ యంత్రంలో వేలిముద్ర ద్వారా మరియు గ్రామా సచివాలయ మొబైల్ యాప్ నందు ఈ కేవైసీ నమోదు తప్పకుండా చేసుకోవాలి అని మండల తహసిల్దార్ ఈరమ్మ తెలిపారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ కలిసిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్



నల్లమాడ, మేజర్ న్యూస్ :మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని పుట్టపర్తి నియోజకవర్గం ఓబులదేవరచెరువు మండలానికి చెందిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సున్నం పల్లి శ్రీనివాస్ రెడ్డి కలిశారు. నియోజకవర్గ సమస్యలపై విన్నవించారు. పార్టీ అభివృద్ధి కోసం భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలు గురించి జగన్ వివరించినట్లు తెలిపారు. భవిష్యత్తు లో వైఎస్సార్సీపీ పార్టీ బలోపేతం కోసం నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ గ్రామాన పర్యటించి పార్టీ పటిష్ట పరిచేందుకు నాయకులతో కలిసి కృషి చేయడం జరుగుతుందని జగన్ కు వివరించినట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కలిసి నియోజకవర్గ సమస్యలపై వివరించడంతో ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని అమరావతి లో కలవడం తో పలువురు వైకాపా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. హర్షం వ్యక్తం చేసిన వారిలో అశ్వర్థ నాయుడు, తదితరులు ఉన్నారు.

## మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తెచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే

### – సీఎం చిత్రపటానికి పాలాభిషేకం – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ బీకే, మాజీ ఎమ్మెల్సీ గుండమల

మడకశిర మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతిభవనం వద్ద శనివారం నియోజకవర్గంలో ఉన్న మీ సేవా సభ్యులు సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేష్ ల చిత్రపటాలకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, హిందూపురం పార్లమెంటు సభ్యులు బి కే పార్థసారథి, తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మీ సేవా సభ్యులు మాట్లాడుతూ, ఏపీ అసెంబ్లీ సమావేశంలో రాష్ట్రంలో ఉన్న మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొస్తామని, మీసేవ కేంద్రంలో అన్ని సర్వీసులను పునః ప్రారంభించి ప్రజలకు మెరుగైన సేవలను అందించే విధంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షించదగ్గ విషయం అని వారు తెలిపారు. మీసేవ కేంద్రాలకు పూర్వ వైభవం తీసుకొచ్చిన



కూటమి ప్రభుత్వానికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఐదు మండలాల కన్వీనర్లు,నాయకులు, నియోజకవర్గ మీసేవ కేంద్ర సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీ గ్రామ సభ

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : గత ఆర్థిక సంవత్సరంలో మండల వ్యాప్తంగా గల 25 పంచాయతీలలో చేసిన జాతీయ ఉపాధి హామీ పనులను పరిశీలించిన సామాజిక తనిఖీ బృందం రూపొందించిన సమగ్ర నివేదిక పై శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ప్రత్యేక సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పనుల ప్రగతి, అవకతవకలు, ప్రజా ఫిర్యాదులపై ప్రత్యేక సామాజిక తనిఖీ బృందం వారు మండలం లో ఏడవ తేదీ నుండి 21వ తేదీ వరకు పనుల పరిశీలన, వాటి ప్రగతి పై ప్రజలకు వివరించడం, ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను పరిశీలించడానికి, స్వీకరించడానికి గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగింది, వీటిపై జరిగిన తనిఖీలపై సమగ్ర నివేదిక రూపొందించి ప్రజావేదికలో తనిఖీ బృందం వివరించడం జరిగింది . మండల వ్యాప్తంగా గల పంచాయ తీలలో సుమారు 15 కోట్ల 88 లక్షల రూపాయల వ్యయంతో 647 వివిధ రకాల పనులు చేపట్టడం జరిగిందని, అందులో మెటీరియల్ కాంపోనెంట్ క్రింద ఆరుకోట్ల ఐదు లక్షల రూపాయలు, కూలీల ద్వారా 9 కోట్ల 83 లక్షల రూపాయలు పనులు చేయడం జరిగిందని



వాటికి సంబంధించిన బిల్లులు చెల్లించడం జరిగిందన్నారు. కాగా ఈ పనులలో జరిగిన లోటుపాట్లు అవకతవకల కారణంగా 7 లక్షల 42 వేల రూపాయలు అపరాధ రుసుము, రికవరీ చేయాలని వారు నివేదికను సమావేశంలో ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు అంజన్ రెడ్డి, డిసైడింగ్ ఆఫీసర్ శివశంకర్, ఏడిపి వెంకటాచ లపతి, అంబుడ్స్ మెన్ పర్సన్ వెంకట శివారెడ్డి, ఏవివో నాగేశ్వరరావు, ఈవో ఆర్ డి ఇంచార్జ్ ఎంపీడీవో దివాకర్, పంచాయతీ సెక్రటరీ మంజుల, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, టెక్నికల్ సిబ్బంది, పంచాయతీ సెక్రటరీ పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి.. ప్రిన్సిపాల్



తనకల్లు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో ఆరో తరగతి నుండి ఇంటర్మీడియట్ ( బైపిసి) వరకు 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశం కోసం ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అమీ దాభి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరానికి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ప్రవేశం కొరకు దరఖాస్తు లు స్వీకరించడానికి నోటిఫికేషన్ విడుదలైనట్టు పేర్కొన్నారు. పేద, అనాథ, తల్లి లేక తండ్రి లేని వారు, బయట పిల్లలు బడి మానేసిన వారు, ఎస్సీ, ఎస్టీ, ఓబీ సీ, మైనార్టీ విద్యార్థులు ఏప్రిల్ 11 వ తారీకు లోపల ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ పాఠశాల లో ప్రవేశము ను విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవా లన్నారు. మరిన్ని వివరాలకు కార్యాలయం పని వేళలు తెలుసు కోవచ్చున్నారు.

## రైతు సేవా కేంద్రాల తనిఖీ

తలుపుల, మేజర్ న్యూస్: మండల పరిధిలోని ఓదులపల్లి, కుర్లి, ఉడములకుర్తి రైతు సేవా కేంద్రాలను శనివారం మండల వ్యవసాయ అధికారి షాదాబ్ తనిఖీ నిర్వహించారు. ఆయా కేంద్రాల్లోని రైతులకు అవగాహన కల్పించి రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య ను రిజిస్టర్ చేయించాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ లకు ఆదేశించారు.



## ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని వినతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆశ వర్కర్లకు కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఫిరోజా బేగంకు వినతి పత్రం అందజేశారు. ఆశావర్కర్స్ యూనియన్ ఆల్ ఇండియా కమిటీ పిలుపు మేరకు ఆశా వర్కర్లకు కనీసవేతనం 26 వేలు ఇవ్వాలనీ, ఉద్యోగులగా గుర్తించాలని కోరుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌభాగ్య మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనాలతో పాటు, ఆశాలను కమ్యూనిటీ హెల్త్ వర్కర్లుగా గుర్తించాలని ఏఎన్ఎం శిక్షణ పొందిన ఆశలను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని, కోరారు. ఈకార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సౌభాగ్య జిల్లా ఉపాధ్యక్షురాలు మంజుల, జిల్లా సహాయ కార్యదర్శి చెన్న కృష్ణమ్మ,ముత్యాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దేవర ఎద్దు వేల్పుకు ఉపాధ్యాయురాలు విరాళం



కదిరి రూరల్ , మేజర్ న్యూస్ : కదిరి రూరల్ మండలం లోని బూరుగుపల్లి గ్రామం లో ఏప్రిల్ 13న దేవర ఎద్దు వేల్పు ఉత్సవం జరగనుంది. వేల్పు జాతర నిర్వహణకు అదే గ్రామంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు గా విధులు నిర్వహిస్తున్న దుర్గం రామయ్య గారి కృష్ణవేణి రూ.5వేలు విరాళాన్ని నిర్వాహకులకు శనివారం అందజేశారు. గ్రామంలో జరిగే వేల్పు ఉత్సవానికి విరాళమంద చేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణమ్మ గ్రామస్తులు ధన్యవా దాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మారుతి, శ్రీనివాస్, నరసింహులు, శివ, గంగులప్ప పాల్గొన్నారు.

# వైభవంగా తీర్థవాది.. శ్రీవారి చక్రస్నానం

## - ఆనందోత్సవాలతో వసంతాలు చల్లుకొన్న భక్తులు





కదిరి, మేజర్ న్యూస్ :బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం శ్రీవారి తీర్థవాది కార్య క్రమాన్ని వైభవంగా నిర్వహిం చారు. ఉదయం శ్రీవారి భృగు తీర్థం లో శ్రీదేవి, భూదేవి సమేతంగా శ్రీవారి ఉత్సవ మూర్తులకు చక్రస్నానం, స్తపన , తిరుమంజనం, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామి వారిని తిరువీధులలో ఊరేగింపు గా ఆలయానికి చేర్చారు. ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడ వేద పండితులు శ్రీవారి కంకణాలు తొలగింప చేశారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా పట్టణానికి చెందిన తాయి అశ్వర్థ నారాయణ శెట్టి తాయి ప్రభాకర్ గుప్తా కుటుంబ సభ్యులు వ్యవహరించారు. శ్రీవారి పునః దర్శనం ఆదివారం ఉదయం ఆరు గంటల 30 నిమిషాలకు ఉంటుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున వసంతాలు తెల్లకొంటూ భృగుతీర్థం వద్ద శ్రీవారి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ వెండి దండి శ్రీనివాసరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు ఏవి నరసింహాచార్యులు, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పలు రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల పట్టాలను కేటాయించాలి

## - దళితులకు, ఇల్లు, స్మశానవాటిక లేని గ్రామం ఉండకూడదు - పార్టీలకతీతంగా పేదలకు ఇళ్లు మంజూరు చేయాలి

## - రెవిన్యూ అధికారుల సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర, మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇల్లు మంజూరు చేయాలని మడకశిర శాసనసభ్యులు ఎం.ఎస్. రాజు రెవిన్యూ అధికారులకు సూచించారు. స్థానిక పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం వద్ద శనివారం వారు ఐదు మండలాల రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మాట్లాడుతూ..ఇల్లులేని దళితుడు ఉండకూడదు, శ్మశానం లేని గ్రామం ఉండకూడదని, అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలకతీతంగా ఇళ్లు మంజూరు చేయాలని అధికారులకు ఆయన సూచించారు.. అర్హులైన ప్రతి లబ్ధిదారులకు కులం, మతం, పార్టీలకు అతీతంగా ఇళ్లపట్టాలను కేటాయించాలన్నారు. గ్రామాల్లో పేదలకు పొజిషన్ సర్టిఫికెట్ జారీ విషయంలో వీఆర్ఓలు చేతివాటం ప్రదర్శిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయని,..ఇళ్ల మంజూరు విషయంలో అధికారులు ఎవరైనా పేదల దగ్గర డబ్బులు వసూలు చేస్తే, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవిన్యూ అధికారులను , సిబ్బందిని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు హెచ్చరించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలను కేటాయించాలని ఆయన స్పష్టం చేశారు. వివిధ సమస్యల పైన కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సమస్యలు రాకుండా చూసుకుంటూ, కాలయాపన చేయకుండా అధికారులు మెరుగైన సేవలను ప్రజలకు అందించాలని ఆయన అధికారులకు సూచించారు.. అర్హులైన ప్రతి పేదవాడికి ఇళ్ల పట్టాలను ఇచ్చి, పేదల సొంతింటి కలను నెరవేర్చడానికి సహకరించాలని ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస మూర్తి, ఐదు మండలాల రెవిన్యూ అధికారులు, సిబ్బంది, స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత లేని వారు వైద్యం చేస్తే కఠిన శిక్షలు తప్పవు



రాయదుర్గం మేజర్ న్యూస్ : అర్హత లేని వ్యక్తులు వైద్యం పేరుతో నకిలీ వైద్యం చేసి ప్రాణాలతో చెలగాటమాడితే చూస్తూ ఊరికి ఉండిపోమని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విబి దేవి హెచ్చరించారు. రాయదుర్గం పట్టణంలో శుక్రవారం మూసా క్లినిక్ అందు ప్రథమ చికిత్స అందించాల్సిన వ్యక్తి ఐ వి బాటిల్స్ పెట్టి మూడేళ్ల పాప మృతికి కారణమయ్యారనే పత్రికా వార్తలకు స్పందించి జిల్లా వైద్యాధికారి శనివారం మూస క్లినిక్ ను సీజ్ చేసి నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హత లేని వ్యక్తులు వైద్యులని బోర్డు పెట్టుకుని అభం శుభం తెలియని రోగులను ఆకర్షించి తెలిసి తెలియని వైద్యం అందించి ప్రాణాలు హరించడం అత్యంత బాధాకర అంశం అన్నారు. జీవించడానికి అనేక వృత్తులు ఉన్నాయని తమ అర్హతలకు అనుగుణంగా ఉపాధిలను ఎంచుకోవాలని హితబోధ చేశారు. ఏలాంటి అర్హతలు లేకుండా తాత తండ్రి కొడుకులు వైద్యం చేయటం ఏమిటని ప్రశ్నించారు. మానవ ప్రాణాలతో చెలగాటం ఆడటం క్షమించరాని నేరం అన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే అందించాల్సిన వ్యక్తులు ధనాశతో రోగులను పీడించి ఇంజక్షన్లు యాంటీబయాటికులు స్టెరాయిడ్లు వేసి ప్రాణాల ముప్పు తేవడం సహించమన్నారు. ప్రథమ చికిత్స మాత్రమే నిర్వహించేందుకు వీలు కాకపోతే తమ ప్రథమ చికిత్స కేంద్రాలు మూసుకోవాలని ఆదేశించారు. నెల రోజుల్లో వైద్యం వికటించి ఇద్దరు మరణించారన్న వార్తలు తనను కలిచి వేషాయన్నారు. ఇక ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని పట్టణంలోని అన్ని ప్రథమ చికిత్స కేంద్రాలకు నోటీసులు జారీ చేయాల్సిందిగా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రాజేంద్రప్రసాద్ కు ఆదేశించారు. గల్లి గల్లిలోని వైద్యం అందిస్తున్న ప్రథమ చికిత్స కేంద్రాలను తనిఖీ చేసి హెచ్చరికలు జారీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి త్యాగరాజు ఆరోగ్య విద్య విస్తరణ అధికారి గంగాధర్, వైద్యులు డాక్టర్ రమేష్, ఆరోగ్య బోధకులు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.


జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116



విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.

కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి


# సూర్య ఎఫెక్ట్..

## వెలిగిన వీధి లైట్లు



తలుపుల, మేజర్ న్యూస్: తలుపుల మేజర్ పంచాయతీ పరిధిలో ఓబిఆర్ ప్రధాన రహదారిలో వీధి లైటు మినుకు మినుకు మంటూ వెలగడం ఆ రహదారి గుండా రెడ్డి వారి పల్లి, ఉబ్బరవాండ్లపల్లి కాలినడకతో పోయే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇదే విషయాన్ని ఇటీవల సూర్య దినపత్రికలో "మినుకు మినుకు మంటున్న లైట్లు" కథనం ప్రచురించడం జరిగింది. విద్యుత్ అధికారులు స్పందించి వాటి స్థానంలో కొత్త దీపాలు ఏర్పాటు చేయడం జరిగింది. దీనితో పలు గ్రామాల వాసులు సూర్య దినపత్రికకు అభినందనలు తెలియజేశారు. అలాగే ఆ రోడ్డు గుండా చెత్తా చెదారం కుప్పలు పేరుకు పోవడం, చెట్లు ఉండడంతో విష పురుగులు తిరుగుతూ ఉంటాయి. అవి ఎక్కడ కుడతాయని ప్రజలు భయాందోళన గురి అవుతున్నారు. వాటిని సైతం శుభ్రపరిస్తే ఇబ్బందులు ఉండవని గ్రామస్తుల పేర్కొంటున్నారు.

## దరఖాస్తులు ఆహ్వానం : ఎస్ఓ శిరీష

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో గల కేజీబీవీలో ఆరవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశాలకు ఆసక్తి గల విద్యార్థినీలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ఎస్ ఓ శిరీష తెలిపారు. ఆరవ తరగతి కి 40 సీట్లు, ఇంటర్లో ఎంపీసీ యందు 40 సీట్లు కేటాయించారని, ఆన్లైన్లో దరఖాస్తు చేసి న తర్వాత కేజీబీవీ పత్రాలను సమర్పించాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఓ ఒక ప్రకటనలో తెలిపారు.

### పెన్నహోబిలంలో తిష్ట వేసిన కార్యాలయ సిబ్బందిని...

# మరోచోటుకు బదిలీ చేయండి

## సిపిఎం డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో తరచు అవినీతి అక్రమాలు చోటు చేసుకోవడంతో భక్తుల మనోభావాలు పూర్తిగా దెబ్బతింటున్నాయని, కార్యాలయ సిబ్బంది బరితెగించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని, వాటిని ఆధారాలతో పాటు పత్రికల్లో ప్రచురిస్తున్నా సంబంధిత దేవదాయ, ధర్మదాయ శాఖ అధికారులు కానీ అధికార పార్టీ నేతలు కానీ పట్టించుకోకపోవడం దురదృష్టకరమని సిపిఎం మండల కార్యదర్శి మధుసూదన్, పార్టీ ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పెన్నహోబిలంలో భక్తులు హుండీలో వేసిన ఐదు తులాల విలువైన బంగారు సొత్తుల అపహరణకు యత్నించిన ఘటనపై సిపిఎం నాయకులు శనివారం స్థానిక సిపిఎం కార్యాలయం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య భవన్ లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. మార్చి 18వ తేదీ స్వామివారి హుండీ లెక్కింపులో భాగంగా



భక్తులు హుండీలో వేసిన విలువైన బంగారు సొత్తులు దొంగలించి, తిరిగి హుండీలో వేయడం ఇంటి దొంగల ఘన కార్యమేనని, ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడం మరింత అనుమానాలకు తావిస్తోందని సిపిఎం నాయకులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తరచూ అవినీతి తంతు కొనసాగుతోందని, వాటిని నిలువరించి, కార్యాలయ సిబ్బందిపై చర్యలు తీసుకోవడంలో దేవదాయ శాఖ, అధికార పార్టీ నేతలు పూర్తిగా వైఫల్యం చెందినట్లు స్పష్టమవుతోందన్నారు. గత ఏళ్లకాలంగా ఇక్కడే తిష్ట వేసి విధులు నిర్వర్తిస్తున్న ఇంటి దొంగలకు దేవాలయ ఆర్థిక మూలాలపై పూర్తిస్థాయి పట్టు దొరికినట్లు వెల్లడించారు. ఈ క్రమంలోనే అవినీతి తంతు కొనసాగుతోందని తెలుస్తోందన్నారు. నూతన రథం ఏర్పాటుకు భక్తులు పెద్ద ఎత్తున విరాళాలు సమర్పించినా, దేవదాయ శాఖ బ్రహ్మ రథం తయారీకి కనీస చర్యలు చేపట్టకపోవడం పై భక్తులు పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం చేస్తున్నట్లు గుర్తు చేశారు. పెన్నహోబిలంలో తరచూ జరిగే అవినీతి అక్రమాలకు అడ్డుకట్టు వేయాలంటే తక్షణమే అక్కడ తిష్ట వేసిన ఆలయ సిబ్బందిని మరో చోటుకు బదిలీ చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మురళి, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## బెలుగుప్ప మండలంలో ప్రపంచ జల దినోత్సవం

### పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రపంచ జల దినోత్సవం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశం మేరకు నీటి సంరక్షణ మన సంరక్షణ అనే నినాదంతో శనివారం మండల వ్యాప్తంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంను ఎంపీడీవో లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో కొత్త ఫారం ఫండ్స్ పనులకు భూమి పూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెలుగుప్ప గ్రామంలో టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, దుద్దేకుంట గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ తిమ్మప్ప, తగ్గుపర్తి గ్రామంలో టిడిపి సీనియర్ నాయకులు రాధాకృష్ణ, దబ్బర వెంకట్ నాయుడు వారి వారి గ్రామాలలో ఫారం పాండ్స్ కు భూమి పూజలు చేసి అనంతరం మాట్లాడుతూ నీటి అవశ్యకత పారం ఫండ్స్ యొక్క ఉపయోగాలు గురించి క్లుప్తంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, టిడిపి నాయకులు, జాతీయ ఉపాధి హామీ సిబ్బంది ఏపీ ఓ మురళి జూనియర్ ఇంజనీర్ రామకృష్ణ, టీఏలు నాగేంద్ర విజయ్, అన్ని గ్రామ పంచాయతీ క్షేత్ర సహాయకులు, ఉపాధి మేట్స్ కూలీలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్న ప్రసాద వితరణ గావించిన పట్టణ వేద హాస్పిటల్ ఎండి డా.జయవర్ధన్ రెడ్డి, జాహ్నవి దంపతులు

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి నిత్యాన్న ప్రసాద వితరణలో పట్టణ వేద హాస్పిటల్ ఎండి డా జయవర్ధన్ రెడ్డి, జాహ్నవి దంపతులు పాల్గొన్నారు. కసాపురం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి శనివారం మలగవెల్లి గ్రామం ఆలూరు మండలం, కర్నూలు జిల్లా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి భజన బృందం వారిచే అధ్యక్ష కార్యదర్శులు ధనంజయ సంజీవయ్య 20 మంది సభ్యులు పాల్గొనడం జరిగినది. అనంతరం తలారి పరుశురాముడు మాట్లాడుతూ నిత్యాన్న ప్రసాద వితరణ 777వ రోజు భాగంగా పట్టణ వేద హాస్పిటల్ ఫౌండర్ ప్రముఖ డాక్టర్ జయవర్ధన్ రెడ్డి జాహ్నవి దంపతుల పెద్ద కూతురు ఉమాశ్రీ పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్న ప్రసాదం చేయడం జరిగినది. ఆలయ అభివృద్ధికి వారి సహకారంగా రూ.10,116లు రూపాయలు ఇవ్వడం జరిగింది రుద్రమ్మ శంకర గౌడ్ అన్న ప్రసాద్ వితరణకు నగదు ఇవ్వడం జరిగినది. సహాయ సహకారాలు అందిస్తున్న భక్తులందరికీ



ధన్యవాదాలు తెలియజేస్తూ శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి వారి దివ్య ఆశీస్సులు అందరికీ ఎల్లవేళలా ఉంటాయని ఉండాలని మనసారా స్వామి అమ్మవారిని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ పిల్లల పుట్టినరోజులు పెళ్లి రోజులు నూతన ఉద్యోగాలు మన ఇంటిలో ఏమైనా శుభకార్యాలు ఉన్నచో నిత్య అన్న ప్రసాదములో వందల మందికి మీ కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్న ప్రసాదం చేసుకొనవచ్చును. ఈ కార్యక్రమంలో తలారి శకుంతలమ్మ, మల్లికార్జున స్వామి, శివ రత్న, శశికళ, నారాయణ, అయ్యప్ప, సేవకులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం విశ్వవిద్యాలయం బోర్డ్ అఫ్ స్టడీస్ మీటింగ్ ను ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు ఆధ్వర్యంలో శనివారం పరిపాలన భవన్లోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఉన్న బీ.టెక్ సిలబస్ ను 2023 సంవత్సరం లో న్యూ ఎడ్యుకేషన్ పాలసీకి అనుగునంగా మార్పులు చేయడం జరిగిందన్నారు. ఇంతవరకు మొదటి సంవత్సరం, రెండవ సంవత్సరం సిలబస్ రూపకల్పన చేశామని, బీ.టెక్ మూడవ, నాలుగవ సంవత్సరానికి కావలసిన పాఠ్యాంశాలను తయారు చేసేందుకు బోర్డ్ ఆఫ్ స్టడీస్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మీటింగ్ లో మొదటగా అందరు బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్స్ కు తోటి మెంబర్స్ తో కలిసి ఉపకులపతి కాన్ఫ రెన్స్ హాలు లో ఆన్ లైన్ మీటింగ్ నిర్వహించి, రెగ్యులేషన్ లో కొన్ని మార్పులకు ప్రతి పాదనకు అనుమతి తీసుకున్నారు. తర్వాత ప్రతి ఇంజినీరింగ్ బ్రాంచ్ బోర్డు ఆఫ్ స్టడీస్ సమావేశాన్ని చైర్ పర్సన్స్ అద్వర్యంలో నిర్వహించి, స్ట్రచ్చర్, సిలబస్ ను చివరిదశ కు చేర్చారు. ప్రతి విభాగం లోను మైనర్, హానర్ డిగ్రీ ప్రోగ్రాం ను ప్రతిపాదన చేశారు. దీని ప్రకారం ఏదైనా విద్యార్థి 18 క్రెడిట్లు ఎక్కువగనక చదివితే ఇంజినీరింగ్ డిగ్రీ తో పాటు మైనర్స్, హానర్స్ ఇస్తామని తెలిపారు. ప్రస్తుత పరిస్టితులకు అనుగుణంగా క్వాంటం కంప్యూటింగ్ లో మైనర్ చేయడానికి అనుమతి ఉంటుందని మరియు 40 శాతం క్రెడిట్స్ ఆన్ లైన్ లో చదువుకోవడం కోసం అనుమతి ఇచ్చారు. దీనితో పాటు మ్యాండటరీ ఐదు రోజులు వర్క్ షాపు, ప్రతి సెమిస్టర్ లోను ఎక్స్ పర్ట్ లెక్చర్, క్రెడిట్ డిపాజిట్ కోసం ఆమోదం తెలిపారు. ప్రతి విద్యార్థి పైనల్ ఇయర్ రెండవ సెమిస్టర్ లో ఇంటన్ షిప్, మూడవ సెమిస్టర్ సమ్మర్ బ్రేక్ లో ఇంటన్ షిప్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ స్ట్రచ్చర్ సిలబస్ 2025- 26 లో మూడవ సంవత్సరం చదువబోయే విద్యార్థులకు అమలు చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఆచార్య ఎన్. దేవన్న, ఆచార్య పి. ఆర్. భానుమూర్తి, డి ఏ పి ఆచార్య ఎస్.వి. సత్యనారాయణ , బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్స్, మెంబర్లు పాల్గొన్నారు.

## గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని మాదిగలకు ఉపయోగపడేలా చర్యలు చేపట్టండి

### పట్టణ మాదిగుల డిమాండ్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణ నడిబొడ్డున ఉన్న హరిజన హాస్టల్ స్థలాన్ని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని, వారిపై చర్యలు తీసుకుని విలువైన గాంధీ హరిజన హాస్టల్ స్థలాన్ని మాదిగల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పట్టణ మాదిగలు డిమాండ్ చేశారు. గాంధీ హరిజన హాస్టల్ స్థలంపై స్థానికేతరులు చెలాయిస్తున్న పెత్తనాన్ని నిరసిస్తూ శనివారం పట్టణానికి చెందిన ఆరు మెట్ల మాదిగలు స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. అంతకుముందు మూగ బసవన్న కట్ట నుంచి గడియార స్తంభం మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు పెద్ద ఎత్తున ప్రదర్శన చేపట్టారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద సంబంధిత వినతి పత్రాన్ని ఆర్ఐ రామకృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు బసవరాజు, మీనుగ రాజు, విశ్రాంత ఉపాధ్యాయులు ఎర్రి స్వామి మాట్లాడుతూ కొంతమంది స్వార్థపరులు హాస్టల్ స్థలాన్ని కాజేయాలని ఎస్సీ వర్గాల్లోనే స్థానికులకు స్థానికేతరులకు గొడవలు జరిగే చర్యలకు పాల్పడుతున్నట్లు గుర్తు చేశారు. స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హరిజన హాస్టల్ కమిటీ పేరుతో స్థలం కబ్జా చేసేందుకు కొంతమంది కుట్రలు పన్నుతున్నారని, ఇకనుంచి అలాంటి చర్యలకు దూరంగా ఉండాలని వారిని కోరుతున్నట్లు తెలిపారు. హరిజన హాస్టల్ స్థలంలో మాదిగ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలని పట్టణానికి చెందిన మాదిగలు ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మీనుగ రమేష్, దివాకర్, సురేష్, పెద్దన్న, వార్డు సభ్యులు రామాంజనేయులు, మీనుగ రవి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## మధ్యప్రదేశ్ కు చెందిన బ్రహ్మచారి నర్మదానంద స్వామీజీ పాదయాత్ర

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :**

భారతీయ సనాతన సాంప్రదాయ పరిరక్షణ కోసమే పాదయాత్ర చేస్తున్నట్లు మధ్యప్రదేశ్‌కు చెందిన బ్రహ్మచారి నర్మదానంద్ స్వామీజీ పేర్కొన్నారు. మధ్యప్రదేశ్ జల్ కోటి ప్రాంతానికి చెందిన నర్మదానంద్ స్వామీజీ దేశంలోని శక్తిపీఠాలను పాదయాత్రగా దర్శించాలని తమ గురువు స్వర్గీయ శ్రీమణి మాతాజీ ఆదేశాలతో మధ్యప్రదేశ్‌లోని అమర్ కంటక్ నుంచి పాదయాత్రగా శక్తి పీఠాలను దర్శించుకుంటూ వస్తూ శనివారం బెలుగుప్పకు చేరుకున్నారు. నర్మదానంద్ స్వామీజీకి స్థానికులు విశ్రాంతి ఉపాధ్యాయులు ఈశ్వరప్ప, వేణుగోపాల్, ధనుంజయ తదితరులు సాదరంగా స్వాగతం పలికారు. స్థానిక శ్రీ నగరేశ్వరస్వామి ఆలయంలో కొంత సమయం విశ్రాంతి తీసుకుని స్థానికులతో మాట్లాడారు.

ఇప్పటివరకు తాను 17వేల కిలోమీటర్ల పాదయాత్ర చేసుకుంటూ ఇప్పటికే 38 శక్తిపీఠాలను దర్శించానన్నారు. స్వీయ ఆధ్యాత్మిక ఉన్నతి, భారతీయ సనాతన సాంప్రదాయాలను పరిరక్షించాలన్న ఉద్దేశంతో పాదయాత్రను చేపట్టానన్నారు. అనంతరం తన పాదయాత్రను కొనసాగించారు. తెలంగాణలోని అలంపూర్ జోగులాంబ శక్తిపీఠం దర్శనానికి బయలుదేరి వెళ్లారు. స్వాగతం పలికిన వారిలో పురోహితులు నందగోపాల్, వెంకటరమణ, వేణుగోపాల్, ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## దారి దోపిడీ దొంగల ముఠా అరెస్టు...
### కత్తి, కారు, నగదు స్వాధీనం

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కియా ఉద్యోగిని కారులో ఎక్కించుకొని కొంత దూరం వెళ్ళాక కత్తితో బెదిరించి, జేబులోని నగదు మరియు అకౌంట్ లోని నగదు ను లాక్కున్న దారి దోపిడీ దొంగల ముఠాను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు సిఐ బోయ శేఖర్ తెలిపారు. 19.03.2025 రాత్రి గోరంట్ల మండలంలోని పులగుర్లపల్లి గ్రామం వద్ద నిలబడి వున్న, పులగుర్లపల్లి గ్రామ నివాసి ఎన్. నంద కుమార్ (27) తండ్రి లేట్ నరసింహప్ప అను అతనినీ పెనుకొండ వెళ్ళడనికి వాహనాల కోసము వేచి వుండగా, 4 గురు వ్యక్తులు గండం సంతోష్, పస్తం కళ్యాణ్, పస్తం శివాజీ, తూర్పాటి ఆదర్శ్ లు టిఎస్-21-ఎఫ్ -0092 నంబరు గల కారులో బెంగళూరు వైపు నుండి వచ్చి నంద కుమార్ ని బలవంతగా, కారులోకి లాక్కుకి అతనినీ చంపుతామని కత్తితో బెదిరించి అతని వద్ద గల రూ.60వేల నగదు, మరియు ఫోన్ పే ద్వారా రూ.15,450ల డబ్బు, దోచున్నారు,నంద కుమార్ చాకచక్యంగా తప్పించుకొని పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే పోలీసులు రంగం లోకి దిగి బెంగళూరు - హైదరాబాదు జాతీయ రహదారిపై అదుపులోకి తీసుకున్నారు. నందకుమార్ ఫిర్యాదు మేరకు గోరంట్ల పోలీసు స్టేషన్ ఇన్స్ స్పెక్టరు బోయ శేఖర్ కేసుగా నమోదు చేసి, నేరము చేసిన నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి, వారి వద్ద నుండి ఒక కారు, ఒక కత్తి, రూ.12000ల నగదు స్వాధీన పరుచుకుని, వారిని పెనుకొండ కోర్టు వారి వద్ద హాజరు పరచగా, పెనుకొండ కోర్టు వారు వారికి 15 రోజులు రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు.

## ఘనంగా ప్రపంచ జల దినోత్సవం



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జోగన్నపేట పంచాయతీ బొమ్మిరెడ్డి పల్లి యందు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఏపీవో మంజుల ఆధ్వర్యంలో ప్రపంచ జల దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఏపిడి రమేష్ బాబు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా, మహిళా నాయకురాలు అరుణ రాజశేఖర్ విచ్చేశారు. పూజా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రారంభించారు.వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జల దినోత్సవం సందర్భంగా ప్రతి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇంకుడు గుంతలు, ఫారం పనులు, తదితర నిర్మాణ పనులను ప్రారంభించే కార్యక్రమాన్ని నిర్వహించారు, ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించే పలు పనులపై అవగాహన కల్పించారు. భూగర్భ జలాల పెంపుదల, ఫారం పనుల నిర్మాణంతో చేకూరే లబ్ధి, పలు అంశాలపై అవగాహన కల్పించారు. కార్య క్రమంలో ఈసీ బాలు నాయక్, టీఏ లు గంగాధర్ ,జహీర్, ఫీల్డ్ అసిస్టెంట్లు శ్రీనివాస్, భాస్కర్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితులకు ఆర్ఆర్ చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలి. రైతు సంఘం నాయకులు




**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా విలువైన భూములు కోల్పోతున్న బాధ్యత రైతులకు ప్రభుత్వం ప్రవేట్ మార్కెట్ ధర చెల్లించాలని, ఆర్ అండ్ ఆర్ చట్టం ప్రకారం పరిహారం అందించాలని రైతు సంఘం నాయకులు శనివారం స్థానిక తహసీల్దార్ నారాయణస్వామికి వినతి పత్రం అందజేశారు. జాతీయ రహదారి నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతుల భూములు ప్రైవేట్ మార్కెట్లో కోట్లాది రూపాయల విలువ చేస్తాయని, ఆ భూము లకు అరకురా పరిహారం ప్రకటించడం దారుణం అన్నారు. భూ నిర్వాసితులకు మార్కెట్ ధర మేరకు పరిహారం ఇవ్వాలని, 2013 భూసంస్కరణ చట్టం ప్రకారం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాల పెద్దన్న, సిపిఎం మండల కార్యదర్శి ఆటో పెద్దన్న, మండల వెంకటేష్, బాబ్జాన్, నాగప్ప, పోతులయ్య, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పు వాడితేనే గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉంటారు
### చోలసముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి

**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం కేంద్రంలోని చోళ సముద్రం గ్రామపంచాయతీలో శనివారం ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐటీసీ వారి సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణ మేళా ప్రోగ్రాం ను స్థానిక కుడే రు మండలం చోళ సముద్రం గ్రామ ఆర్డిటి స్కూల్ దగ్గర నిర్వహించినరు, గ్రామ సర్పంచ్ వడ్డే రమాదేవి, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..అయోడిన్ ఉప్పు వాడితేనే గర్భవతులు బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమానికి వర్కర్స్ లక్ష్మి, సంగమ్మ గర్భవతులు బాలింతలు పోషణమేల కార్యక్రమానికి హాజరు కావడం జరిగింది.ఇందులో భాగంగా ఐ జి డి జిల్లా కోఆర్డినేటర్ ఎం. ధరగయ్య మాట్లాడుతూ... ఈ పోషణ మేళా ప్రోగ్రామ్స్ 12 గ్రామాలలో ఈనెల 12 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుపుతున్నామని తెల్పిన్నారు. ఈ పోషణ మేళా ల కు 320 మంది పురుషులు, మహిళలు పిల్లలు పాల్గొని, ఎత్తు, బరువు కొలతలు చెక్ చేసుకుని, మరి కొన్ని ఆటలు గేమ్స్ ద్వారా బహుమతులు పొందినరు పోష్టిక ఆహారం గురించి క్విజ్ కండక్ట్ చేసినారు, గెలిసినవరికి ప్రైజెస్, న్యూట్రిషన్ కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేసినాము. 5 స్టాల్స్ ఏర్పాటు చేసినాము, మొదటి స్టాల్ లో ఎత్తు బరువు కొలతలు తెల్పిన్నారు.రెండవ స్టాల్ లో మంచి వంట పద్ధతులు, మంచి ఆహార పద్ధతులు, రింగ్ గేమ్, వీల్ గేమ్ స్నేక్ లాడర్ గేమ్, రింగ్ గేమ్, వీల్ గేమ్, స్నేక్ లడర్ గేమ్ అది. సూక్ష్మ పోష్టిక ఆహారం పైన అయోడిన్ డిఫిషన్సీ వలన కల్గు అనారోగ్య ల గురించి. మంచి ఆహారపు



అలవాట్ల గురించి తెల్పినము. అందులో భాగంగా సూక్ష్మ పోష్టిక ఆహారం గురించి అవగాహన,ఫుడ్ పిరమిడ్, రోజు నా ప్లేట్ గురించి అవగాహనా కల్పించినరు. ఈ కార్యక్రమం ఐజిడి డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ శ్రీ. దర్గయ్య ఆధ్వర్యంలో నిర్వహించినారు. గర్భిణీ స్రీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పోస్టికహారం బాగా తీసుకోవాలి అని తెల్పినారు రక్త హీన వారు అయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం ఉందని, పిల్లలు తెలివైన వారు పుట్టుతారు., అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే అయోడిన్ సాల్ట్ , సూక్ష్మ పోస్టిక ఆహరం బాగా తీసుకోవాలని తెల్పిన్నారు..స్టుల పోస్టిక ఆహారం మరియు సూక్ష్మ పోస్టిక .ప్రతి వారు తప్పనిసరిగా 50% ఆహారం వెజిటబుల్, ఆకు కూరలు, పండ్లు ఉండాలని తెల్పిన్నారు. అయోడిన్ సాల్ట్ వాడితే గర్భిణీ స్త్రీ లు, భలింతాలు, పిల్లలు ఆరోగ్యాంగా ఉంటారని తెల్పిన్నారు ఈ కార్యక్రమంలో చోల సముద్రం సర్పంచ్ వడ్డే రమాదేవి .ఐ జి డి స్టాఫ్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ గార్లు పాల్గొన్నారు.




## అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తాం...
### యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అప్పారి వెంకటస్వామి ఆశయాలను కొనసాగిస్తామని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు లింగమయ్య అన్నారు. శనివారం స్థానిక యుటిఎఫ్ ఆఫీసు లో అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒకవైపు అరకొర వేతనాలు మరోవైపు మేనేజ్మెంట్లు, విద్యాధికారులు ప్రభుత్వ నిరంకుశ వైఖరి కింద నలిగిపోతున్న ఉపాధ్యాయులకు ధైర్యం చెప్పి ముందుకు నడిపించిన నాయకుడు అప్పారి వెంకటస్వామి. అన్ని క్యాడర్ల ఉపాధ్యాయులను ఐక్యంగా ఉంచడం కోసం ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ను ఏర్పాటు చేసిన వారిలో ముఖ్య నాయకుడు అప్పారావు వెంకటస్వామి అన్నారు. ఆయన స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని పోరాటాలు ఉద్యమాలు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు మేలు చేసే విధంగా యుటిఎఫ్ ను బలోపేతం చేయడానికి మనమందరం కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోవిందరాజులు ప్రధాన కార్యదర్శి లింగమయ్య గౌరవాధ్యక్షులు రమణయ్య జిల్లా కార్యదర్శి సుబ్బరాయుడు ఆడిట్ కమిటీ కన్వీనర్ చంద్రమోహన్ సీనియర్ నాయకులు నాగేంద్ర నాయకులు వీరేశ్వరాచారి పవన్ కుమార్ మహమ్మద్ గౌస్ వెంకట నాయుడు రాజేంద్ర శివప్రసాద్ రాజకుల్లాయప్ప మోడల్ స్కూల్ నాయకులు వెంకటేశులు శివానంద జగదీశ్వర రెడ్డి విజయుడు తదితరులు పాల్గొన్నారు.

## పీవీసీ పైపులకు దరఖాస్తు చేసుకోండి
### మండల వ్యవసాయ శాఖ అధికారి

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీ ధరలపై పీవీసి పైపులు మంజూరు చేస్తుంది. నల్లమాడ మండలానికి 13 యూనిట్లు మంజూరైనట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. ఈ పీవీసీ పైపులు కావలసిన రైతులు సోమవారం లోపు డీడీలు చెల్లించి సంబంధిత అధికారులకు అందజేయాలన్నారు. పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంకు చలానా, బ్యాంక్ పాస్ బుక్, వన్ బి, ఆధార్, ఇటీవల తీయించుకున్న పాస్పోర్ట్ జత చేసి వ్యవసాయ శాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. సంబంధిత వివరాల కోసం సమీపంలో ఉన్న ఆర్ బి కే కేంద్రంలో ఉన్న వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు. సోమవారంతో గడువు ముగుస్తుంది. అందు కు అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వం పరిహారం పెంచాలి
### గ్రామసభను తిరస్కరించిన రైతులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు ప్రస్తుత మార్కెట్ ధర మేరకు పరిహారం చెల్లించాలని, గతంలో అందజేసిన పరిహారం తమకు సమ్మతము కాదని, బాధిత రైతులు పేర్కొన్నారు. భూములు కోల్పోయిన రైతుల అభిప్రాయం సేకరించడానికి శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో గ్రామసభను నిర్వహించగా రైతులు గ్రామ సభ తీర్మానాలను తిరస్కరిస్తూ అసమ్మతి ప్రకటించారు. ముదిగుబ్బ పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా గతంలో పట్టణ శివారులో ఎకరం కోటి రూపాయలు విలువ చేసి భూములను సగం వరకు కోల్పోయామని, ప్రస్తుతం చేపట్టిన విస్తరణ కారణంగా పూర్తి భూములను కోల్పోతున్నామని వారు తెలిపారు. ప్రస్తుతం పట్టణ శివారులో ప్రైవేటు మార్కెట్లో ఎకరా కోటి రూపాయలు వరకు ఉందన్నారు, గతంలో తమకు అందించిన పరిహారం చాలడం లేదని అధికారుల దృష్టికి తెచ్చిన వారు ఆర్బిట్రేషన్ వెళ్ళమని సలహా ఇచ్చారు. కానీ నేటికీ దీనివల్ల ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. ప్రస్తుతం విస్తరణ ద్వారా ఉన్న భూములు కోల్పోయే పరిస్థితి నెలకొందని వారన్నారు. అత్యంత విలువైన భూములను పూర్తిగా కోల్పోయే పరిస్థితి ఉందని తద్వారా తాము భవిష్యత్తు లో వీధిన పడాల్సి ఉంటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎకరాకు 9 లక్షల చొప్పున ప్రకటించారని దానికి మూడు రెట్లు అందిస్తామని అధికారులు తెలుపుతున్నారు/ కానీ తాము కోల్పోతున్న భూములు మార్కెట్ విలువ నేడు ఎకరాకు కోటి రూపాయలు వరకు ఉందన్నారు. మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలని వారు కోరారు, వీటిపై నిర్వహించిన గ్రామ సభను బహిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. రైతుల ఆవేదన, వినుతలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తానని తాసిల్దార్ నారాయణస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్, మరో 20 మంది బాధ్యత రైతులు పాల్గొన్నారు.

## యువకుడు ఆత్మహత్య



**పరిగి, మేజర్ న్యూస్ :** మండలం జయమంగళి నదిలో పురుగులు మందు సేవించి యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం వెలుగు చూసింది. బెంగళూరులో ప్రింటెడ్ బి కంపెనీలో టీ షర్ట్ సంబంధించిన లేబుల్ సెక్షన్లో విధులు నిర్వహించేవారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెంగుళూరు యశ్వంత్ పుర్ చెందిన జగదీష్ (32) అనే యువకుడు పరిగి జయమంగళి బ్రిడ్జి కింద వెంట తెచ్చుకున్న పురుగుల మందును కూల్ డ్రింక్ లో కలుపుకొని సేవించి మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించారు కేసు నమోదు చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని తెలిపారు.

## 25 న కదిరిలో మెగా జాబ్ మేళా....



పుట్టపర్తి. మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీ కదిరి లోని బ్లూమూన్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి హరికృష్ణ తెలిపారు. 25 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, నిరుద్యోగ యువతీ , యువకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ మెగా జాబ్ మేళా లో 25 బహుళ జాతియ కంపెనీలు పాల్గొనుచున్నాయని , వాటి ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువతి యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళాలో హాజరు అయ్యే నిరుద్యోగ యువతీ,యువకులు విద్యార్హతలు పదవ తరగతి,ఇంటర్, ఐ.టి.ఐ, డిప్లొమా,బి. ఫార్మసీ ఫార్మసీ, నర్సింగ్ / ఎనీ డిగ్రీ , ఎనీ బి.టెక్, పి.జి, చదివిన వారు 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల వయసు కలిగిన అభ్యర్థులు అర్హులని,ఈమెగా జాబ్ మేళా లో సెలెక్ట్ అయిన అభ్యర్థులకి నెలకి రూ 10 వేల నుండి 40 వేల వరకు జీతం ఉంటుందని తెలియజేశారు.ఈ ఇంటర్వ్యూలకు హాజరు అయ్యే అభ్యర్థులు ఖచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్,ఆధార్ కార్డ్,రెండు ఫోటోలతో అర్హత కలిగిన నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు, 9390176421, 9182288465 ఫోన్ నంబర్స్ కు సంప్రదించాలని తెలియజేశారు.

## తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహన డ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలి...

### వేతన పెంపునకు కృషి చేయాలని సీఎంకు వేడుకోలు..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : వృత్తి దైవంగా నమ్ముకొని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళల ఆరోగ్య సంక్షేమం కోసం గర్భం దాల్చిన మహిళలు సురక్షితంగా క్షేమంగా ఆసుపత్రి నుంచి వారి వారి ప్రాంతాల గృహాలకు ప్రయాణ సౌకర్యార్థం ఉచితంగా భారతదేశంలోనే మొట్టమొదటిసారిగా 102 తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన సౌకర్య పథకాన్ని అమలు చేశారు. గత పది సంవత్సరాలుగా తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్లుగా పనిచేస్తున్నాం. నెలకు రూ.7870 జీతం తీసుకుంటూ చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ కడుభారంగా జీవిస్తున్నామని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహన డ్రైవర్స్ అసోసియేషన్ అనంతపురం జిల్లా నాయకులు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 31న తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ టెండర్ ముగుస్తున్నదని. నిర్వహించబోవు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ టెండర్ వేలంపాటలో దక్కించుకున్న సంస్థల ద్వారా నెలకు రూ 18 ,500 రూపాయలు జీతాన్ని పెంచే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోడ్పాటునందించి 102 డ్రైవర్ల జీవితాలలో వెలుగులు నింపాలని తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ డ్రైవర్స్ అసోసియేషన్ జిల్లా నాయకులు డ్రైవర్లు పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ ఏఈఓ మృతి



మడకశిర మేజర్ న్యూస్: మండల పరిధిలోని చందకచెర్ల గ్రామంలో శ్రీశైలం దేవస్థానం రిటైర్డ్ ఏఈఓ సదానందం అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి అక్కడకు చేరుకుని ఆయన మృతదేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆంజనేయులు, కౌన్సిలర్ ఉమా శంకర్, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగు యువత అధ్యక్షుడు తిమ్మరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ పేలి వృద్ధురాలు మృతి

### - నగరంలోని షిరిడి నగర్ లో ఘటన



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని షిరిడి నగర్ లో పేలి మంగళ లక్ష్మీదేవి (75) అనే వృద్ధురాలు మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక షిరిడి నగర్ లో నివాసం ఉంటున్న లక్ష్మీదేవి వంట చేసేందుకు గ్యాస్ అంటించబోయింది. అప్పటికే పైప్ ద్వారా గ్యాస్ లీక్ అవుతున్న విషయాన్ని ఆమె గమనించకుండా పోయింది. దీంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి ఆమెకు తీవ్రంగా మంటలు వ్యాపించాయి. ఆమె ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకి వచ్చే ప్రయత్నం చేయగా తన ఇంటిలో సామాన్లు చెల్లాచెదురుగా పడిపోవడంతో తన గుమ్మం వద్ద ఆమె పడిపోయి అక్కడికక్కడే మృతి చెందింది. దీంతో విషయం తెలుసుకున్న మూడవ పట్టణ పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# డేటా నైపుణ్యాలతోనే ఉద్యోగ అవకాశాలు

### -ఎస్వీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధరరెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కంప్యూటర్ సైన్స్‌లో డేటా నైపుణ్యాలతో ఉద్యోగావకాశాలు మెరుగ్గా ఉంటాయని ఎస్వీ డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఎస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో కంప్యూటర్ సైన్స్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి టెక్నికల్ సింపోజియం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాజిస్టిక్స్ డేటా అర్కిటె క్చర్, డేటా సైన్స్ వంటి ఉద్యోగాలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉందన్నారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరే వారు కూడా డేటా సైన్స్ రంగంలోకి వెళ్లేందుకు ఇష్టపడుతున్నారన్నారు .విద్యార్థులు ఇందులో ఉన్న నూతన అవకాశాల గురించి తెలుసుకోవాలన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన కంప్యూటరు సైన్స్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డా.ఎన్.ఉదయ్ భాస్కర్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వివిధ రంగాలను మార్చుగల, ఆరోగ్య సంరక్షణ, రవాణా, ఆర్థికం, విద్య, మార్కెటింగ్ మరియు వినోదం వంటి అనేక పరిశ్రమలను విప్లవాత్మకంగా మార్చగల సామర్థ్యాన్ని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కలిగి ఉందని దాని ప్రాముఖ్యతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటుచేసిన వివిధ ప్రదర్శనలు తిలకించి



అత్యుత్తమ ప్రదర్శనను కనబరచిన విద్యార్థులు జ్ఞాపికలను ప్రశంశా పత్రాలను అందజేశారు. అసోసియేషట్ ప్రొఫెసర్ డా.కె.నటరాజ్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ విద్యలో రోబోటిక్స్,ఆటోమేషన్ ప్రాముఖ్యత వివిధ పరిశ్రమలలో విద్యార్థుల ఉనికి పెరుగుతున్నందున, భవిష్యత్తు కోసం సిద్ధం చేయడంలో రోబోటిక్స్, ఆటోమేషన్ కీలక పాత్ర పోషిస్తాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఎన్.ఎ .వి ప్రసాద్,కంప్యూటర్ సైన్స్ విభాగం ఎన్.లావణ్య.టి.విక్రమ్,పేట రామకృష్ణయ్య ,సి.దివ్యశ్రీ, డి.తిమ్మరాజు ,ఎన్.దివ్య,బి.జాహ్నవి,ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కండి

### -ఎఐటీయూసీ జిల్లా స్థాయి కార్యశాలలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను అప్పగిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య పిలుపునిచ్చారు. ఏఐటియుసి జిల్లాస్థాయి కార్యాశాలలు శనివారం అనంత నగర శివారులోని శ్రీకృష్ణ గార్డెన్స్‌లో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి జే రాజారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమానికి అధ్యక్షత ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ రాజేష్ గౌడ్ అధ్యక్షత వహించారు. తొలుత ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ ముఖ్య ఆహ్వానితులు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్ జెండా ఎగరవేశారు.ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి జగదీష్, ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య, ఏఐటియుసి కార్య నిర్వాహణ కార్యదర్శి చలసాని రామారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి డి.జగదీష్, ఏఐటియుసి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రోజుకొక చట్టం తీసుకొస్తూ ప్రజలను న్యాయవంచన చేస్తూ, కార్మికులకు శాపంగా మారే జీవోలను తయారు చేస్తూ, పొట్టకూటి కోసం అనేక రంగాల్లో శ్రమను పెట్టుబడిగా పెట్టి బ్రతకడానికి తినడానికి ఉంటే చాలని పద్ధతిలో కార్మికులు జీవనం సాగిస్తుంటే, కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం మాత్రం కార్మికుల పొట్టగొట్టే చట్టాలు తీసుకువచ్చారన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా, కార్మికులకు బడ్జెట్లో ఏమాత్రం నిధులు కేటాయించకుండా కేవలం హిందూ ధర్మం అని పదేపదే పాట పాడుతూ ప్రజాపాలన గాలికి వదిలేసి కార్మిక చట్ట సవరణలు వ్యతిరేకిస్తూ, పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం




చూడతామని, లేబర్ కోడులను అమలు కాకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్న బిజెపి వైఖరి మానుకోవాలన్నారు. కేంద్రంలో మోదీ రాష్ట్రంలో కుటుంబ ప్రభుత్వం ప్రజా కార్మిక సమస్యలు పక్కకు పెట్టారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా విశాఖ ఉక్కు పై నోరు విప్పాలన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తుందన్నారు. భవిష్యత్తులో కార్మిక ఉద్యమాన్ని కార్మికుల సమస్యల పైన పోరాడ్డానికి నూతన నాయకత్వం ను యువజన నాయకత్వాన్ని సైదాంతికంగా రాజకీయంగా శాస్త్రంగా తయారు చేయడానికి ఈ కార్యశాలలు (వర్క్ షాప్) దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగ సుబ్బారెడ్డి, సిపిఐ అన్నమయ్య జిల్లా కార్యదర్శి నర్సింలు, సిపిఐ అనంతపురం జిల్లా కార్యదర్శి సి జాఫర్, సత్యసాయి జిల్లా కార్యదర్శి వేమయ్య, అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణస్వామి,మల్లికార్జున,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు లింగమయ్య,శ్రీరాములు,పద్మావతమ్మ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి సంతోష్ కుమార్,గిరిజన సమైక్య రాష్ట్ర నాయకులు రామాంజనేయులు,ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి వి.కృష్ణుడు, నగర అధ్యక్షులు జి చిరంజీవి,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు సిరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉషోదయ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి..

### - ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు

హిందూపురం మేజర్ న్యూస్:- ఈనెల 15 నుండి ఒంటి పూట బడులను నిర్వహణ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ , ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాల నాయకులు నరసింహామూర్తి ,చంద్రశేఖర్, నందీష్ లు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నటువంటి ఉషోదయ పాఠశాల యాజమాన్యం పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఈనెల 15 నుంచి వంటి పూట బడులను రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించడం జరిగింది. కచ్చితంగా ప్రతి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అమలు చేయాలని విద్యాశాఖ అధికారులు చెప్పినప్పటికీ దానిని ఏమాత్రం లెక్కచేయకుండా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం మూడు గంటల 30 నిమిషాల వరకు తరగతులు నిర్వహిస్తున్నారు. ఎండలు ఇంత



తీవ్రంగా ఉన్న ఈ రకంగా చిన్న పిల్లలను ఒంటిపూట బడులు పెట్టకొని మానసికంగా వేదనకు గురి చేస్తున్న ఈ పాఠశాల యాజమాన్యం పైన విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు ఎంఈఓ గంగప్పకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్ ,నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు .




## యువత ఆన్‌లైన్ జూదానికి దూరంగా ఉండండి : ఎస్ఐ గోపి

తనకల్లు, మేజర్ న్యూస్: ఐపీఎల్ క్రికెట్ సీజన్ సందర్భంగా ఆన్లైన్ బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని ఎస్సై గోపి సూచిం చారు. మండల పరిధి లోని కొక్కంటి క్రాస్ నుండి తనకల్లు పోలీస్ స్టేషన్ వరకు శనివారం యువకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ యువత ఆన్లైన్ బెట్టింగ్ లతో పాటు పలు మోసపూరితమైన లోన్లు తీసుకొని వాటి ద్వారా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం తో పాటు కుటుంబ సభ్యులకు వద్ద దోషులుగా నిలబడలేక ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు. అలాంటి జూదానికి దూరంగా ఉండి ఉత్తమ పౌరులుగా మెలగాలన్నారు. యువతలో చైతన్యం తీసుకురావడానికి కొంతమంది యువకులు ముందు కొచ్చి ర్యాలీ నిర్వహించి అవగాహన కార్యక్రమం నిర్వహించిన వారికి అభినందనలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మండలం లోని యువకులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకులు నిరసన

కదిరి టౌన్, మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ పేరుతో మాలలకు అన్యాయం చేసేలా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ శనివారం పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో మాల మహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి.. రాజ్యాంగంలో పొందుపరిచిన ఎస్సీ రిజర్వేషన్ యథాతథంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ కోసం ఆర్డినెన్స్ తీసుకురావడానికి సిద్ధమైందని, బిల్లును అసెంబ్లీలో ఆమోదింప చేయకుండా ఆర్డినెన్స్ రూపంలో అమలు చేసి జాతీయ కమిషన్కు పంపాలని చూస్తోందని తెలిపారు. ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ శాతం పెంచి అమలు చేస్తే తమ అభ్యంతరం చేయబోమన్నారు. ఉన్న రిజర్వేషన్లు మాలలకు రిజర్వేషన్ శాతాన్ని కుదించాలని చూస్తే కోర్టుల ద్వారా న్యాయ పోరాటం చేస్తామని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా నాయకులు పిచ్చల రామచంద్ర, పచ్చర్ల శ్రీనాథ్, కదిరి త్యాగరాజు, మధు సూదన్, సూర్య నారాయణ, ఆంజనేయులు, ప్రసాద్, చంద్రమౌళి, పార్నపల్లి నారాయణస్వామి, ముని పాల్గొన్నారు.

## చంద్రబాబు, మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం



అగళి మేజర్ న్యూస్: ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంపై మండలంలోని దళిత నాయకులు శనివారం బస్టాండ్ కూడలిలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం కేక్ ను కట్ చేసి దళిత నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకున్నారని దళిత నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు లోకేష్,నాగోజి, రాయుడు,మల్లేష్,లింగన్న, భూతరాజు శివరామరాజు, వీర కేత,చిగనాగప్ప తదితరులు పాల్గొన్నారు..

## పేద ముస్లింలకు రంజాన్ తోఫా పంపిణీ

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : ముస్లిం సోదరులకు అతి పవిత్రమైన పండుగ రంజాన్. నెల రోజుల పాటు ఉపవాస దీక్ష చేస్తూ రంజాన్ పండుగ ను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవడం జరుగుతుంది. శనివారం పట్టణంలోని 24 వార్డు లోని నజీర్ ఖాన్, సమీర్ ఖాన్ ఆధ్వర్యంలో 500 మంది పేద ముస్లిం మైనార్టీలకు రంజాన్ తోఫాను పంపిణీ చేశారు. పేద ధనిక మేధా ధనిక అన్న తేడా లేకుండా రంజాన్ పర్వదినాన్ని ప్రతి ముస్లిం కుటుంబం సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ముస్లింలకు సరుకులు పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. పేదలకు సాయం చేస్తే.. అల్లా కృప, దీవెనలు తమపై ఉంటాయన్న విశ్వాసంతో తుఫాను పంపిణీ చేసినట్లు వారు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ ఆమోదంలో కీలకపాత్ర పోషించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు సన్మానం



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ బిల్లు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం పొందడానికి మాల ,మాదిగ ఎమ్మెల్యేలను సమన్వయం చేస్తూ, ప్రభుత్వానికి దళితులకు మధ్య సంధానకర్తగా వ్యవహరిస్తూ ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీ ఆమోదం పొందడంలో కీలక పాత్ర పోషించిన మడకశిర ఎమ్మెల్యే టీటీడీ బోర్డు మెంబర్ ఎంఎస్ రాజును శనివారం అనంతపురంలోని ఆయన నివాసంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్, ఎఎస్పీ నాయకులు మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చాలు అందచేసి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ మాట్లాడుతూ తెదేపాలో ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షునిగా, ఎస్సీ వర్గీకరణ సమస్యపై సంపూర్ణ అవగాహన కలిగిన నాయకుడిగా, మాల మాదిగ ఎమ్మెల్యేలను సమన్వయం చేస్తూ ముఖ్యమంత్రి వద్ద అనేక సందర్భాల్లో వర్గీకరణ అంశంపై ఏకాభిప్రాయం తీసుకురావడానికి చర్చలు జరిపిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు కృషి మరువలేనిదని అన్నారు. వర్గీకరణపై శాసనసభలోనూ, శాసనమండలిలోనూ తీర్మానం పూర్తయిన సందర్భంగా వీలైనంత త్వరగా ఆర్డినెన్సు జారీ చేసి, వర్గీకరణ ఫలాలను ఎస్సీ ఉప కులాలకు అందించాలన్నారు.2026 జనాభా లెక్కల సేకరణ అనంతరం తప్పకుండా జిల్లా యూనిట్ వర్గీకరణ చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కట్టుబడి ఉన్నారని, నిండు అసెంబ్లీలో కూడా ప్రకటించారన్నారు. ఆయనపై మాదిగలకు సంపూర్ణ విశ్వాసం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు బండారు కదిరప్ప, ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్పగారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏ.హనుమంతరావు, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ , నాయకులు నాగభూషణ ఉపాధ్యక్షులు బండారు నాగేంద్ర, భైరవ కుమార్, నందిగం వీరయ్య, .మల్లికార్జున, తొలితరం నేతలు సాకే సాయిరాం,గంగరాజు యువ నాయకులు సోమలదొడ్డి నాగరాజు, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# 24 న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ హిందూపురం రాక

హిందూపురం మేజర్ న్యూస్: ఈనెల 24వ తేదీ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ హిందూపురం రానున్నారని సిపిఐ కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 23వ తేదీ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఏప్రిల్ 14వ తేదీ అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మార్చి 23వ తేదీ నుండి ఏప్రిల్ 14 వరకు సిపిఐ జాతీయ కార్యవర్గం పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో ర్యాలీలు, సదస్సులు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని జాతీయ సమితి పిలుపు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా హిందూపురం, మడకశిర, పెనుగొండ నియోజకవర్గల సమావేశం హిందూపురం పట్టణంలోని చౌడేశ్వరి కాలనీ సాయిరాం ఫంక్షన్ హాల్



నందు ఈనెల 24వ తేదీ సోమవారం ఉదయం 10 గంటలకు సదస్సు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ , జిల్లా కార్యదర్శి వేమయ్య హాజరవుతున్నారు అన్నారు. కావున ఈ మూడు నియోజకవర్గాల పార్టీ కార్యదర్శులు, మండల కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, ప్రజా సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రజా సంఘాల నాయకులు, సిపిఐ శాఖ కార్యదర్శిలు, పార్టీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని వినోద్ కోరారు.

## 23న నరేంద్ర మోడీ అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ సిపిఐ బహిరంగ సభ విజయవంతం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి ..



కూడేరుమేజర్ న్యూస్ : నరేంద్రమోడి అనుసరిస్తున్న మితవాద, మతోన్మాద కార్పోరేట్ శక్తుల అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ రాజ్యాంగ పరిరక్షణకై సిపిఐ ఆధ్వర్యంలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి కేశవరెడ్డిపిలుపు నిచ్చారు శనివారం కూడేరు లో. విలేకరుల సమావేశంలో.ఆయన మాట్లాడుతూ... కేంద్రంలో 3వ సారి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడి ప్రభుత్వం తన ఆర్.ఎస్.ఎస్ అనుకూల సిద్ధాంతాన్ని మరింత ముందుకు తీసుకుపోయేందుకు పావులు కదుపుతోంది. దేశంలో ప్రాంతాల మధ్య మతాల మధ్య విద్వేశాలను రెచ్చగొడుతోందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా రాష్ట్రాల యొక్క హక్కులను హరించి వేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలనే వారిపై అర్బన్ నక్సలైట్లు అని ముద్రవేస్తూ ప్రజాస్వామిక విలువలను అణిచివేస్తోందన్నారు. దేశాన్ని కార్పోరేట్ చేతుల్లోకి పెట్టేందుకు వారికి అనుకూలమైన చట్టాలను తీసుకొస్తోందన్నారు. మార్చి 23 తేది నుండి ఏప్రిల్ 14వ తేది వరకు ప్రచారకార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా మార్చి 23వ తేది (ఆదివారం) సాయంత్రం 4 గంటలకు లలిత కల పరిషత్ వద్ద రైతు బజార్ నుంచి ర్యాలీగా అనంతపురము నగరంలోని కె.ఎస్.ఆర్. జూనియర్ కాలేజి ముందు బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల పార్టీ కార్యదర్శి నారాయణమ్మ సిపిఐ నాయకులు బి రమణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పెరుగు సంగప్ప ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మల్ల రాయుడు సిపిఐ నాయకులు ధనరాజు తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్‌బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : వక్ఫ్ బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని వైఎస్ఆర్సిపి గ్రీవెన్స్ సెల్ జిల్లా అధ్యక్షులు బాకే హబీబుల్లా శనివారం ఒక ప్రకటనలో కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనేక బహిరంగ సభల్లో చంద్రబాబు నాయుడు తనకు హిందువులు ముస్లింలు రెండు కళ్ళు లాంటి వారని ప్రకటించారన్నారు. చంద్రబాబు నాయుడు ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో రాష్ట్రములో ఉన్న హిందువుల పుణ్యక్షేత్రం తిరుపతి ప్రవిత్రతను కాపా తిరుపతి పవిత్రతను కాపాడు క్రమంలో తిరుపతిలో ఒబెరాయ్ గ్రూప్స్ కు చెందిన ముంతాజ్ హోటల్, ఇతరులకు వాణిజ్య కార్యాకలాపాల కొరకు కేటాయించిన భూములను చంద్రబాబు నాయుడు రద్దు చేశారని, అదే స్ఫూర్తితో చంద్రబాబు నాయుడు ముస్లిం మైనారిటీలకు న్యాయం చేయాలని కోరారు. దేశంలో సెక్యూలర్ వాదులు, ముస్లింలు వ్యతిరేకిస్తున్న కేంద్రం ప్రభుత్వం పార్లమెంటు లో చట్టం చేయాలని తెస్తున్న వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు 2024 నందు అన్య మతస్థులకు వక్ఫ్ బోర్డు కమిటీలలో స్థానం కల్పించాలనే అభ్యంతకర సవరణ కు అడ్డుకొని ముస్లింలకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి వక్ఫ్ బోర్డు బిల్లు కు వ్యతిరేకంగా ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని ఆయన కోరారు.



## ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో ఏకగ్రీవం

### - ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ నాయకుల హర్షం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలో ఎమ్మార్పీఎస్, ఎంఈఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్ నందు డా బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ కూడలిలో 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగా అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవంగా ఆమోదం పొందిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ ఉద్యమాలను త్యాగాలను గుర్తించిన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎస్సీ వర్గీకరణ పోరాటయోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఎమ్మార్పీఎస్ ఎంఈఎఫ్ నాయకులు బాణాసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు సతీష్ కుమార్, ఆంజనే యులు, ఎం ఈ ఎఫ్ గౌరవాధ్యక్షులు రామకృష్ణ, సుమో శీన, నాగార్జున, ఆర్టీసీ బాబయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివకుమార్, నియోజకవర్గం అధ్యక్షులు అంజన మూర్తి, రాము, శంకర్, ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు మోహన్ బాబు, టైలర్ గంగాధర్, అంజి, నాగన్న, మూర్తి, సింగిరెడ్డిపల్లి నాగరాజు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న నూతన యాదవ సంఘం కమిటీ ఎన్నిక



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన యాదవ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా, విద్యాపరంగా అన్ని రకాలుగా వెనుకబడిన యాదవ కులస్తుల ఐక్యత కోసం కుల అభివృద్ధి కోసం ఏప్రిల్ 4ను నూతన కమిటీ ఎన్నిక ఉంటుందని యాదవ్ సంగం నాయకులు పేర్కొన్నారు. శనివారం స్థానిక పాత ఊరిలోని ఆలమ్మ గుడి వద్ద యాదవ కులస్తులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2008న వేణు మాధవ యాదవ వెల్ఫేర్ సొసైటీ సంగం నామకరణంతో సంఘం ఏర్పాటు చేసుకున్నామని అయితే గతంలో చేర్పులు మార్పులతో కమిటీ ముందుకు సాగుతుందని గత రెండు సంవత్సరాల వరకు కమిటీ ఎన్నుకోవడం జరిగిందని ప్రస్తుతం ఆ కమిటీని రద్దు పరచుకుంటూ నూతన కమిటీ ఎన్నికకు చర్చించుకున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 4న నూతన వేణుమాధవ్ వెల్ఫేర్ సొసైటీ సంఘం ఎన్నిక జరుగుతుందని యాదవ సంఘం నాయకులు తెలియజేశారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రతి ఒక్క యాదవ కులస్తుడు హాజరుకావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు జి మహేష్ యాదవ్, జిపి నరసింహ యాదవ్, శివశంకర్ యాదవ్, హరికృష్ణ యాదవ్, ఏజీ నరసింహులు యాదవ్ ,శ్రీనివాస్ యాదవ్, ఉపేంద్ర యాదవ్, రమేష్ యాదవ్, నాగరాజ్ యాదవ్, రాజగోపాల్ యాదవ్, గోపాల్ యాదవ్, మైళారి యాదవ్, ఈశ్వరప్ప యాదవ్, అంజి యాదవ్, ఓబులేష్ యాదవ్, మురళి యాదవ్, ఈశ్వరప్ప యాదవ్, భద్రి యాదవ్, నరేష్ కుమార్ యాదవ్, గోపాల్ యాదవ్ పాల్గొన్నారు.

## సచివాలయ దివ్యాంగ ఉద్యోగులకు పదోన్నతులలో తీరని అన్యాయం

### - దివ్యాంగుల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాకే రామాంజనేయులు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో గ్రామ వార్డు సచివాలయంలో అన్ని రకాల ఫంక్షనరీస్ లో దాదాపుగా 1500 మంది నాలుగు రకాల వైకల్యాలు గల దివ్యాంగ ఉద్యోగులు పనిచేస్తున్నారు . రాష్ట్రంలో గ్రామ వార్డ్ సచివాలయ ఉద్యోగుల మెరిట్ జాబితాను అన్ని జిల్లాల్లో దాదాపు పూర్తి కావడం జరిగింది ఈ సీనియార్టీ , ప్రమోషన్ ఛానల్ లిస్టులో దివ్యాంగ ఉద్యోగులకు కొన్ని జిల్లాలలో దివ్యాంగ ఉద్యోగులకు రావలసినటువంటి ప్రమోషన్ ఛానళు కొంతమంది ఉన్నత అధికారులు అవగాహన లోపము లేక దొడ్డి దారి లో పదోన్నతులు కల్పించాలని ఉద్దేశంతో కావచ్చు ఉద్దేశం ఏదైనా దివ్యాంగ ఉద్యోగులకు అన్యాయం చేయడం చాలా దారుణం ఈ విషయాన్ని గ్రామ వార్డ్ సచివాలయ దివ్యాంగ ఉద్యోగుల సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నాము. మూడు సంవత్సరాలుగా ఉన్నత స్థాయి అధికారులను ప్రజాప్రతినిధులను కలుస్తూ దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి వినతి పత్రాలు ఇస్తూ ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినా కూడా దివ్యాంగ ఉద్యోగులకు ఎటువంటి మినహాయింపులు ఇవ్వకపోవడం బాధాకరం. దివ్యాంగులకు అనేక రకాలైనటువంటి చట్టాలు వారి హక్కులను కాపాడుకోవడానికి కొన్ని ప్రత్యేకమైన చట్టాలు ఉన్నప్పటికీ అవి క్షేత్రస్థాయిలో అమలు చేయకపోవడం తో దివ్యాంగ ఉద్యోగులు తీవ్ర ఒత్తిడికి వేదనకు గురి అవుతున్నారు. ప్రభుత్వ పెద్దలు ఉన్నతాధికారులు దివ్యాంగ ఉద్యోగుల పట్ల సహృదయం తో దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షులు అశ్వర్థ రాష్ట్ర కార్యదర్శి సాకే రామాంజనేయులు తెలియజేశారు.

## ప్రజలకు కనీస అవసరాలు కూడా తీర్చలేని ప్రభుత్వాలు ఎందుకు..?

### - కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) డిమాండ్



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని స్థానిక వైఎస్సార్ కాలనీలో నెలకొన్న సమస్యలపై శనివారం వార్డు పర్యటన చేసి స్థానిక ప్రజలను సిపిఎం నాయకులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు ఆలకుంట మారుతీ, సీనియర్ నాయకులు ఎస్ ఎచ్ బాషా, టీ అయూబ్ ఖాన్, గుంపుహరి మాట్లాడుతూ ఈ కాలనీ ఏర్పడి ఇరవై సంవత్సరాలైన ఇంతవరకు ప్రజలకు కనీస అవసరాలైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, వీధిలైట్లు సంపూర్ణ దిశలో లేకపోవడం దారుణమన్నారు. పది రోజులకి ఒక సారి కూడా రాని త్రాగునీరు, అయినా మున్సిపాలిటీ అధికారులు గానీ, ప్రజా ప్రతినిధులకు గాని, పట్టించుకోకపోవడం గమనార్హం అని తెలిపారు. ఇక్కడి ప్రజలు తమ ఆవేదనను తెలిపిన కూడా పరిష్కారం కాకపోవడం ఎంతవరకు సమంజసమని వారు అధికారులను ప్రశ్నించారు. ఏ పనికి అయినా నీరు ప్రధాన అవసరం అని, అటువంటిది నీరు సక్రమంగా సరఫరా చేయక పోతే, కాలనీవాసులు ఎక్కడకెళ్ళి తెచ్చుకోవాలని ప్రజా ప్రతినిధులను మున్సిపల్ అధికారులను వారు ప్రశ్నించారు. మున్సిపల్ కమీషనర్ ఈ కాలనీలో సమస్యలపై తక్షణమే ఇక్కడ పర్యటించి వీరికి ఒక పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు. ఇక రోడ్లు అయితే ఎక్కడ వేయలేదని, అందువలన గుంతలుపడి అస్తవ్యస్తంగా మారిపోవడంతో రాత్రిపూట ఈ కాలనీ లోపలికి ఆటోవాళ్ళు రావాలన్న, ద్విచక్ర వాహనాల్లో రావాలన్నా తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వారు మండిపడ్డారు. అందులోను కాలనీ మొత్తానికి ఒక్కటే డ్రైనేజీ ఉండడం వల్ల ఇళ్ల ముందే మురుగు నీరు నిల్వ ఉండి పోయిందన్నారు. ఇలా పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం వల్ల, రోగాలు ప్రజలు ఇక్కడి పిల్లలు వృద్ధులు అందరూ ఆసుపత్రుల చుట్టూ తిరుగాల్సి పరిస్థితి దాపరించడం జరిగిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూడా పాములు, విషపురుగులు అదికంగా ఉంటాయని, ఇటువంటి చోట రాత్రి వేళల్లో బయటకి రావాలంటేనే బయపడి జీవనం సాగిస్తున్నారని, అందువలన తక్షణమే ప్రజా ప్రతినిధులు, అధికారులు ఈ వైస్సార్ కాలనీ లో నెలకొన్న సమస్యలని పరిష్కరించాలని, లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఖాదర్ బాషా, హైధర్ వలి, వెంకటస్వామి, మహబూబ్ పీరా పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడినటువంటి విద్య జీవితంలో మంచి గుర్తింపు లభిస్తుంది

### - పట్టణ ప్రముఖులు సంధా రాఘవ, ఎంఈఓ రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** క్రమశిక్షణతో కూడినటువంటి విద్య జీవితంలో మంచి గుర్తింపు లభిస్తుందని పట్టణ ప్రముఖులు సంధా రాఘవ, ఎంఈఓ లు రాజేశ్వరి దేవి, గోపాల్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో గల షిరిడి సాయిబాబా కళ్యాణ మండపంలో శ్రీ సాయి విక్టరీ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 14వ వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు బాల బాలికలు అని తేడా లేకుండా అందరినీ చదివించాలని, ప్రభుత్వము కూడా విద్య విషయంలో అనేక సంక్షేమ పథకాలను అందిస్తోందని తెలిపారు. క్రమశిక్షణ, తపన, లక్ష్యం లాంటి వాటిని ప్రతి విద్యార్థి లక్ష్యంగా చేసుకోవాలని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ఉన్నత స్థాయి వరకు చదివించేలా కంకణం కట్టుకోవాలని అన్నారు. అంతేకాకుండా నేటి విద్యార్థులు టీవీలకు సెల్ ఫోన్ లకు బానిస కాకుండా, చదువు అనే వాటికి ప్రాధాన్యత ఇవ్వాలని, చదువును కూడా తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు ప్రోత్సహించినప్పుడే ఆ కుటుంబంలోని పిల్లలు చక్కటి భవిష్యత్తుకు పోయేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. తదుపరి విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రతిభ పిల్లలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ కొండన్న, డైరెక్టర్ రాఘవేంద్ర, కర్రీస్పాండెంట్ జనార్ధన్, పాఠశాల ఉపాధ్యాయులు, పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మే 20న గ్రామీణ హర్తాల్‌ను జయప్రదం చేయండి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : విజన్ 2047 కాదు , వ్యవసాయ కార్మికులకు ఉపాధి అవకాశాలు చూపాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు కోరారు. శనివారం శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రం లోని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యాలయం లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ కార్పొరేట్లకు రాయితీలు , వ్యవసాయ కార్మికులకు ఉపాధి కోత రూపంలో నిధులు తగ్గించి , వ్యవసాయ కార్మికుల వలసలకు కారణం అవుతున్నది. దీనికి తోడు రాష్టంలోని కూటమి ప్రభుత్వం విజన్ - 2047 డాక్యుమెంట్ పేరుతో రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ గా అభివృద్ధి చేస్తానని చెప్పారు కానీ 2047 డాక్యుమెంట్ లో 1 కోటి 20 లక్షల మంది వ్యవసాయ కార్మికుల గురించి ప్రస్తావన లేదనని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించకుండా వారిని అభివృద్ధి పరచకుండా విజన్ 2047 చంద్రబాబు లక్ష్యం ఎలా సాధ్యమని హెచ్చరించారు. గతంలో కూడా చంద్రబాబునాయుడు వ్యవసాయ కార్మికులను విస్మరించి స్వర్ణాంధ్ర 2020 పేరుతో రాష్ట్రాన్ని స్టీల్ ఆంధ్రప్రదేశ్ కూడా చేయలేదని విమర్శించారు. శ్రీ సత్యసాయి జిల్లా లాంటి కరువు జిల్లాలో రెక్కాడితే గాని డొక్కాడని వ్యవసాయ కార్మికులు ఉపాధి కోసం పొట్ట చేత పట్టుకొని సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లే దారి మధ్యలో వందలాది కుటుంబాలు రోడ్డు ప్రమాదాలకు గురై అనాధ కుటుంబాలుగా మారుతున్నరని , వలసల నివారణ చర్యలు ప్రభుత్వాలు నోటి మాటలకే పరిమితం అవుతున్నాయి తప్ప చేతల రూపంలో లేవని తెలిపారు. వ్యవసాయ కార్మికులకు ఉపాధి కల్పించి సంవత్సరానికి 200 పని రోజులు రోజుకు కూలి 600 రూపాయలు , ప్రస్తుతం ఉపాధి కూలీలకు బకాయి ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం వలసల సంరక్షణ చట్టం ఉపాధి పనిముట్లు కేంద్ర బడ్జెట్ లో సంక్షేమ నిధులు , ఉపాధి నిధులు పెంచాలని , ఉపాధి కూలీలకు పనిముట్లు , బకాయి వేతనాలు డిమాండ్ చేస్తూ కేంద్ర వ్యవసాయ కార్మిక సంఘాల పిలుపుమేరకు మే 20వ తేదీన జరిగే గ్రామీణ హర్తాల్ నిరసన కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా జయప్రదం చేయాలని జిల్లా కమిటీ లో తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, జిల్లా కోశాధికారి సాకే వెంకటేష్ , జిల్లా కమిటీ సభ్యులు రమాదేవి , స్వర్ణలత , నారాయణ , బెస్త కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.



## అంగన్వాడి హెల్పర్లకు నియామక పత్రాలు అందజేత

### – ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, పార్లమెంటు సభ్యులు బికే పార్థసారథి , మాజీ ఎమ్మెల్సీ గుండుమల్ల తిప్పేస్వామి

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలో ని ఆర్ అండ్ బి విశ్రాంతి శనివారం నియోజకవర్గంలోని 6 మంది అంగన్వాడీ హెల్పర్లకు అదేవిధంగా విద్యుత్ సబ్ స్టేషన్ల ఆపరేటర్లకు శనివారం నియామక పత్రాలను స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, ఎంపీ పార్థసారథి అందజేశారు. తొలుతగా ఎంపికైన అర్హులు వారికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం అంగన్వాడి హెల్పర్లకు, విద్యుత్ సబ్స్టేషన్ల ఆపరేటర్లకు వారు నియామక పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,ఐదు మండల కన్వీనర్ లు, జడ్పీటీసీ సభ్యులు, నాయకులు,, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ యూఎస్ నాయకుల సమావేశం



కదిరి టౌన్, మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజ్జల వెంకట సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి రాజేంద్రప్రసాద్ లు శనివారం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి స్వగృహంలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. సమావేశంలో ఉపాధ్యాయుల పాత్ర భావి భారత పౌరులను , విద్యార్థినీ, విద్యార్థులు దేశభక్తి నైతిక విలువలతో తీర్చిదిద్దడం పై చర్చించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ లో మన పాత్ర చాలా అవసరం , విద్యార్థుల చే పర్యావరణం గురించి అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని సమావేశంలో పేర్కొన్నారు. అనంతరం నంబుల పూలకుంట మండల కమిటీ ఎంపిక చేశారు. అధ్యక్షుడు చిన్న రెడ్డప్ప, ప్రధాన కార్యదర్శి గా మోహన్ కుమార్, కార్యవర్గ సభ్యులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అమర చంద్రబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన

# అహుడ చైర్మన్ టిసి వరుణ్

### కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘన స్వాగతం...

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శనివారం కర్నూలు జిల్లా పూడి చెర్ల ఫారం పాండ్స్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు విమానాశ్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అనంతపురం జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టిసి వరుణ్, పలు నియోజకవర్గాల ఇన్చార్జిలు జనసేన పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. హాయ్ వరుణ్ అంటూ పవన్ కళ్యాణ్ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ కరచాలనం చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# నాటుసారా తయారు వ్యక్తి అరెస్ట్..

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం నక్కలగుట్టకొండ వద్ద నాటు సారాను తయారు చేస్తున్న వ్యక్తిని శనివారం అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. నిందితుడు గరుగుతాండాకు చెందిన నాగప్ప వద్ద ఆరు లీటర్ల సారాయిని స్వాధీనం చేసుకొన్నామన్నారు. అదేవిధంగా 140 లీటర్ల బెల్లపు ఊటను నశింపచేశామన్నారు. ముద్దాయిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నామన్నారు. నాటు సారా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవని నాగరాజు హెచ్చరించారు. ఈ దాడులలో హెడ్ కానిస్టేబుల్ నాగభూషణం, ఎక్సైజ్ సిబ్బంది సురేష్ బాబు, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

